Reg. No. 1116.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : Sri SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 9-12-42 * No. 224

"భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి స్వాతంత్ర్యం అవసరం"

భారత ప్రభుత్వసభ్యుడు గౌ॥ యన్. ఆర్. సర్కారుగారి ప్రకటన

రాజకీయ సమస్యాపరిష్కారానికి ప్రతిబంధకాలు

బొంబాయి, డిశెంబరు 8:—

"అదర్శప్రాయమైన ప్రభుత్వం యెట్లా ఉండాలనే మాట అట్లా ఉండగా, భారతదేశం సర్వతోముఖంగా అభివృద్ధి కావాలంటే స్వాతంత్ర్యం అవసరమని, రాష్ట్రప్రభుత్వంలోను, కేంద్రప్రభుత్వంలోను, వాణిజ్యరంగాలలోను గల అనుభవంమీద, నాకు స్థిరవిశ్వాసం గలిగింది" అని భారత ప్రభుత్వ వాణిజ్యాంగ సభ్యులగు గౌ॥ నలినీరంజన సర్కారుగారు బొంబయి భారత వర్తకసంఘ అధ్యక్షులగు జే. సి. సెటల్వాడుగారి ఉపన్యాసమునకు ప్రత్యుత్తరముగా చెప్పిరి.

వర్తకుల రాయబారము

భారత వర్తకసంఘ ప్రతినిధులు నేడు భారత ప్రభుత్వ వాణిజ్యసభ్యుని వద్దకు రాయబారము పోయిన సందర్భములో సెటల్వాడుగారు మాట్లాడుతూ భారత వర్తక సంఘం దేశంలో బయలుదేరిన అరాజక ఉద్యమాన్ని ఖండిస్తున్నట్లున్ను, నిర్బంధ విధానంతో భారత రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారము గాదను ఉద్దేశముతో నున్నట్లును చెప్పిరి. ఈ విధంగానే అపరిష్కారంగా ఉంటే దేశంలో విద్వేషాలు పెచ్చుపెరగటానికి అవకాశంఉంది. అందువేత భారత ప్రభుత్వసభ్యులు అందు భారతీయులు రాజకీయ సమస్య పరిష్కారమునకై తమ శక్తిసంతా వినియోగించవలెనని సెటల్వాడుగారు కోరి.

ఇంకను ఆహారపదార్థముల సరఫరా, బ్రిటను వాణిజ్యసంఘము, తూర్పు ఆఫ్రికాకున్నూ, ప్రజలకు దినమతి ప్రత్యేక హక్కు, అంగ్లో అమెరికను నౌకా శాస్త్రజ్ఞుల రేవు పరిశీలన పరిశీలనసంఘము, ఇండియను ఇన్వెస్టుమెన్టు కంపెనీల పాలసీల అనుగుణ్యకారము, ముడి పదార్థాలమీద, దినమతి సుంకము మున్నగు విషయములను గూడ వాణిజ్య సభ్యునితో చర్చించిరి.

సర్కారుగారి ప్రత్యుత్తరము

సెటల్వాడుగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితినిగురించి చెప్పిన దానిమీద గౌ॥ యన్. ఆర్. సర్కారుగారిట్లు చెప్పిరి:—

"ప్రస్తుతం దేశంలో యేర్పడిన దౌర్భాగ్యపు స్థితినిజాని నాకంటె యెక్కువగా విచారించినవారెవరున్ను ఉండరు. నేను ఉద్యోగవ్యామోహంతో యేమో జరుగునని నేను యీ ఉద్యోగంలో చేరలేదు. యింకా అందులో అంటిఉండటాని కది కారణము గాదు. ఇందులోఉండి దేశానికి నిజంగా కొద్దోగొప్పో సేవ చేయటానికి వీలయ్యే శాఖలు కొన్నిఉన్నవి. నేను అనధికారిగా మీతో బాటు దేశసేవ జేయటానికి అవసరం ఉందని యెస్తామనుకుంటే అప్పుడు అట్లా చేయటానికి యేమాత్రం వెనుదీసేవాడిని గాను.

ప్రతిబంధకాలు

రాజకీయ ప్రతిష్టంభం సాధ్యమైనంత త్వరలో తృప్తికరంగా పరిష్కారం కావాలనని నేను ఆత్రముతో నున్నట్లు చెప్పే ఉంటిని. కాని మేము యెన్ని ప్రతిబంధకాలతో పని చేస్తున్నామో మీరు గ్రహించటం మంచిది. రెండు విషయాలను మాత్రం చెపుతాను. ఒకటి, మేము యేదో చేసినా భారతప్రభుత్వచట్టాన్నే అనుసరించవలసి ఉంటుంది. రెండోదేమి టంటే, ప్రస్తుతం భారత ప్రభుత్వసభ్యులుగా ఉన్నవారు యే ఒక్కపక్షంలోనుంచి నియమింపబడ్డవారు కారు. దేశంలోని వివిధ రాజకీయ పక్షాలకు సంబంధించినవారు. రాజకీయ సమస్య పరిష్కారం కావలెననే అందరికీ ఉంది. అయితే యెవరికి వారు తమదృష్టికి తోచిన విధంగా పనిచేస్తున్నారు.

ఇది యిట్లా ఉండగా బ్రిటిషుప్రభుత్వానికి భారతప్రధాన రాజకీయపక్షాలకు ఒక ఒడంబడిక కుదిరితేనే తృప్తికరమైన పరిష్కారమార్గం పరిణతి గాంచగలదు. అందుచేత యిందులో మేము చేయగలది చాలా కొద్ది. ఈకొద్దిలోనే మేము మాశక్తికలంతవరకు మాకు తోచినవిధాన స్వాతంత్ర్యాదర్శం సఫలం గావటానికి ప్రయత్నం చేస్తున్నాము. మేమేమి చేస్తున్నది లోకానికి తెలియటానికి వీలులేదు. అయితే యీ ఆదర్శం చేరగల్గినపుడు నాకంటె సంతోషించేవారెవరూ ఉండరు. ఇవ్వాళ మేము చలాయిస్తున్న అధికారాలకంటె ఎక్కువ అధికారాలను ప్రజాప్రతినిధులైనవారికి అప్పజెప్పటానికి నాకంటే గర్వపడేవారుండరు. నేను రాజకీయ విషయాలను గురించి యింతకంటె యేమిన్నీ చెప్పజాలను." అనిరి.

ఆహారపదార్థాల సరఫరా

తరువాత సర్కారుగారు ఆహారపదార్థాల సరఫరాను గురించి మాట్లాడుతూ యిప్పటి అంచనాలప్రకారం యీ దేశంలో మొత్తంమీద 10 లక్షల టన్నుల ఆహారపదార్థాలకొరత యేర్పడునని చెప్పిరి. ఇది సంవత్సరానికి ఉత్పత్తి అయ్యే 6 కోట్ల టన్నుల ఆహారద్రవ్యాలలో పోలిస్తే బహు కొద్దే. అయినా ప్రత్యేకంగా నియమింపబడ్డ ఆహారశాఖ యీ విషయంలో శ్రద్ధ వహించి యేమిన్నీ కొరతలేకుండా ప్రయత్నాలు జేయగలదు. సింహళం యొక్క మతుల విషయంలో అపోనా యేర్పడ్డది. సెప్టెంబరు నవంబరు మధ్య 24 లక్షలబస్తాల బియ్యం మాత్రం యొసుమతి అయ్యెను. ఆ యొసుమతి కనీసం యెంతవరకు పంపగలమో అంతవరకే తగ్గించబడును.

బ్రిటిషు వ్యాపారసంస్థ

సర్కారుగారు బ్రిటిషు వ్యాపారసంస్థ విషయమై మాట్లాడుతూ యిదుల గురించి భారతవర్తకులలో కలిగిన ఆందోళనను భారతమంత్రి కరిగించినటులు చెప్పుచు భారతదేశ వర్తకానికి గాని, యుద్ధానంతరం ఇండియానుంచి యొసుమతికిగాని ప్రతిబంధకం యేమీ లేకుండా చూడవలెనని కోరినట్లు చెప్పిరి. ఇపుడు బ్రిటిషువ్యాపారసంస్థ యేదేశాలకు యొసుమతి చేయుచుండెనో వాటి కొసుమతిజేయుటను గురించి పనిచేయుటకు భారతసంస్థ ఒకటి స్థాపింపబడునట్లు వారు చెప్పిరి. బ్రిటిషు వర్తక సంస్థకు ప్రత్యేక సౌకర్యములేవీ లేవనిరి.

తూర్పుఆఫ్రికాకు వస్త్రముల దినమతి ప్రత్యేకహక్కును గురించి ప్రభుత్వమునకు పూర్తివివరాలు తెలియగానే ఆలోచించెదమని సర్కారుగారు చెప్పిరి.

సర్. ఆర్చిబాల్డు సింక్లేరుగారు వద్దన్నారట

అప్పుడు లిన్‌లిత్‌గోగారినే మళ్లీ పరించారు

లండను, డిసెంబరు 8:—

ఈమధ్యనింగ స్టాంఫర్డులో లండనవరు యివ్వాళ గ్రాస్తూ చర్చిలుగారు క్రిందటి శుక్రవారం సర్ ఆర్చిబాల్డు సింక్లేరుగారిని ఇండియా వైస్రాయిగా పోవలసిందిగా కోరితే వారు వల్లకాదన్నారని గట్టిగా చెప్పగలవంటున్నారు. సింక్లేరుగారికి వైమానిక శాఖామంత్రి పదవి వదిలిపెట్టి పోవటం యిష్టంలేదు. అదిన్నిగాక లిబరలు పార్టీ నాయకుడుగా ఉండాలనిఉంది చర్చిలుగారు, సింక్లేరుగారు కలసి ఒక రాత్రి కూర్చుకూర్చుకొని పోయినప్పుడు ఇక్కడ ఈ ప్రసంగం, వైస్రాయి పని యిస్తామనటం జరిగిందని ఆలండనరు గ్రాస్తున్నారు.

లిబియా యుద్ధం

గస్తీదళముల చర్యలు

కైయిరో, డిసెంబరు 8:—

లిబియాలో గస్తీదళములమధ్య పోరాటము తప్పితే ఇతర విశేషము లేమియు లేవు. మెర్సా బ్రిగాపైన బ్రిటిషు విమానములు దాడి గావించెను.

ఫ్రాన్సు యుద్ధనావలన్నీ నాశనంకాలేదు

15 యుద్ధనావలు జర్మనివశ మైనవి

టూలాను సంఘటనకు వివరాలగూర్చి కర్మలు నాక్సు ప్రకటన

వాషింగటను, డిశెంబరు 8:—

అమెరికా నౌకాశాఖా కార్యదర్శియగు కర్మలు నాక్సుగారు యీ క్రింది వివరములను ప్రకటించిరి.

టులానులోని ఫ్రెంచి యుద్ధనౌకాదళములోని నాల్గవవంతు మాత్రమే అనగా 15 యుద్ధనావలున్ను 6 పెట్రోలు రవాణానావలున్ను మాత్రమే చెడకుండా మంచిస్థితిలో జర్మనులవశమైనవి. 50 యుద్ధనావలున్ను ఒక సరకు రవాణా నావయున్ను మునిగిపోయెను, లేదా ధ్వంసమయ్యెను. 3 పెద్దయుద్ధనావలు పూర్తిగా పాడైపోయినవి. మరమ్మతుచేయదగినస్థితిలో ఉన్నవి.

ఇప్పుడు ప్రకటింపబడిన యీవివరములు ఇంకను అసంపూర్తివివరములు మాత్రమే, ప్రారంభవార్తలుగాను ఉన్నవి. మునిగిపోయిన నావలను తగినన్ని సాధనపరికరములు గాని తగినంతమందికార్మికులు గాని లేనికారణమున జర్మనివారు పైకితీయలేకపోవచ్చును. అయినప్పటికి, 3 చిన్న క్రూయిజర్లు, 8 నౌకానావలును, 3 డెస్ట్రాయరులున్ను, 2 సిరంగి నావలున్ను యథాతథంగా చెడకుండా ఉన్నవి. మిగిలియున్న యుద్ధనావలలో ఫ్రెంచినావికులు ఇక ఉండరు. జర్మను నావికోద్యోగులేవచ్చి నాటినివశపరచుకొనెదరు.

ఈ నావలఉపయోగం

ఈ యుద్ధమును మధ్యధరాసముద్రంలోనికి తీసికొనివచ్చి, మిత్రమండలియొక్క నౌకాముఖాలను అడ్డగించుటకై పూర్వముకంటె ఇప్పుడెక్కువ బలవత్తరముగా జర్మనులు ప్రయత్నింపగలరు. ఇదివరకు ఇటాలియను యుద్ధ నౌకాదళము ప్రతిఘటించినదానికంటే జర్మను లెక్కువ బాగుగా ప్రతిఘటింపగలరు. కాని మధ్యధరాసముద్రములో బ్రిటిషువారి పెద్ద యుద్ధనావలున్నూ క్రూయిజర్లున్ను కలవు. ఇవి చాలా పెద్దనావలు. వీనిని ప్రతిఘటించుటకు రాగల ఫ్రెంచి యుద్ధనావలు చిన్నవి.

డాకరులోని ఫ్రాన్సునావలు

డాకరులో మిత్రమండలికి ఒప్పజెప్పబడిన అనటి ఫ్రెంచి యుద్ధనావలలో రిచ్లూ అను 35 వేల టన్నుల పెద్ద యుద్ధనావయున్నూ, (1) గ్లోరి, (2) మాంటుకాం (3) జార్జి లేగ్వాస్ అను క్రూయిజర్లున్నూ, మూలియు బ్రెస్టుబుల్ అను డెస్ట్రాయరు నావయునూ, 12 జలాంతర్గాములున్ను 3 మైను స్వీపర్లున్ను, 10 కాల్వెటరులున్ను ఇతర చిన్న యుద్ధనావలున్ను అనేక వర్తకనావలున్ను కలవు.

60 మొదలు 70 యుద్ధనావలు

జర్మనులు టులానులో ప్రవేశించి నప్పుడు 60 మొదలు 70 వరకు యుద్ధనావలు ఆ రేవులో కలవు-అని రూటరు ప్రత్యేక విలేఖరి గ్రాయుచున్నాడు. ఆ రేవులో (1) డనిర్కు (2) స్ట్రాసోబర్గ్ (3) ప్రోవెన్సు అను 3 పెద్ద యుద్ధనావలు కలవు. 10 వేల టన్నుల క్రూయిజర్లు 4 కలవు. చిన్న క్రూయిజర్లు 3 కలవు. డెస్ట్రాయరు అను జలవిమానవాహక నావకలదు. 28 డెస్ట్రాయరులున్ను 20 జలాంతర్గాములున్నూ అచట ఉండెను.

జర్మనివశమైన నావలస్థితి

పై జెప్పిన 3 పెద్ద యుద్ధనావలున్నూ కొంతకాలంవరకు సముద్రప్రయాణమునకు అక్కరకురావు. 1940 జూలై మాసంలో ఓరాను రేవుకద్ద డనిర్కు అను పెద్ద యుద్ధనావ దెబ్బతిన్నది. ఇంకను అది మరమ్మతులో ఉండియుండవచ్చును. ప్రోవెన్సు అను పెద్ద యుద్ధనావ యెక్కువగా నౌకాయుద్ధానికి అక్కరకు వచ్చేదికాదు. జర్మనులకు ప్రస్తుతం చేతికిక్కిన 15 యుద్ధనావలున్నూ కొలదిదినములవరకు ఉపయోగపడవు. అవి రేవులో 2 సం॥ల నుండియు లంగరువేసి యున్నవి.

నీటిలో మునిగిన ఫ్రెంచి యుద్ధనావలను పైకి తిరిగితీయుటవిషయమై ఆలోచించుచు జర్మను నౌకాధికారవర్గము తరఫున పంపబడిన ప్రముఖులు టులానులో ఉన్నారు. వాటిని పైకి తీసినప్పటికి ఉప్పునీటిలో పెక్కుదినాలు మునిగియుండుటవల్ల ఆనావలలోని విద్యుద్యంత్రసాధనములు చాలా చెడిపోయియుండగలవు. వాటిని మరమ్మతుచేసి ఉపయోగపరచుటకు కొన్ని నెలలకాలము పట్టును. 4 పెద్ద క్రూయిజర్లున్నూ, ఒక చిన్న క్రూయిజరున్నూ మునిగియుండవచ్చును, లేదా యెక్కువగా చెడిపోయియుండవచ్చును. జలవిమానవాహకనావ కూడా చాలా చెడిపోయినది.

చెడిపోకుండా ఉన్న నావలు ఏవనగా 1 జీన్ బార్ట్ అను క్రూయిజరున్నూ 2 చిన్న క్రూయిజర్లున్ను 8 డెస్ట్రాయరులున్నూ 4 జలాంతర్గాములున్నూ—ఇవి అక్షరాజ్యాలకు దక్కినవి.

టబూర్బావద్ద మిత్రమండలి తిరుగుదాడులు

తమ రక్షణలలో ప్రవేశించిన శత్రుసేనను తరిమివేయుట

క్రొత్త మిత్రమండలి విమానముల రాక

న్యూయార్కు, డిశెంబరు 8:—

ట్యూనీసియాలో ట్యూనిసుకు సమీపమున టబూర్బావద్ద జరుగుచున్న యుద్ధములో, తమ రక్షణలలోనికి నిన్న చొచ్చుకొనివచ్చిన జర్మనుసేనలను మిత్రమండలి సేనలు తిరుగుదాడి గావించి రాత్రి యవసరికి తరిమివేసెనని మిత్రమండలి ప్రకటన తెలుపుచున్నది.

టబూర్బాకు దక్షిణమునను పడమరను, ఆదివారం రాత్రియందు కొప్పటాంకు యుద్ధము విమానయుద్ధము జరుగుచున్నట్టు అచ్చటి మిత్రమండలి కేంద్రస్థానమునుండి వార్తలువచ్చినవి. దాడి ప్రారంభించిన జర్మనులను తిరుగగొట్టు నిమిత్తం బ్రిటిషు అమెరికను టాంకులు దక్షిణపు వైపునుండి ఒక తిరుగుదాడి ప్రారంభించెను. దానిని శత్రుకాల్బలములు టాంకులు తాత్కాలికముగా ఆపివేయగలిగెను.

ఉత్తరమునుండియు పడమటివైపునుండియు మిత్రమండలివారు బయలుదేరదీసిన మరొక తిరుగుదాడిమాత్రము కొంతవరకు ఫలవంతమైనదని చెప్పవచ్చును.



క్రొత్త మిత్రమండలి విమానములరాక

లండను, డిసెంబరు 8:—

మిత్రమండలివారికి సహాయంగా క్రొత్త సేనలను క్రొత్త ఫైటరు బాంబరు విమానములను వచ్చినట్లు రాయిటరు ప్రత్యేకవిలేఖరి చెప్పుచున్నాడు.

టోకియోమీద దాడి జరుపుటలో పాల్గొన్న అమెరికను వైమానికు లిప్పుడిక్కడికి తెప్పింపబడిరి.

"మాటాంకు దళములకు ఇంతవరకు లేనంత గొప్ప విమాన సహాయ మిప్పుడుకలదు" అని బ్రిటిషువేగాని చెప్పెను.

దక్షిణ ట్యూనీసియా

ట్యూనీసియా ఉత్తరభాగంలో ఈ విధంగా ఘోరయుద్ధము సాగుచుండగా దక్షిణభాగమున ఫ్రెంచిసైనికులు తమ ప్రతాపము కనబరచుచున్నారు కొంతమంది జర్మను సైనికులను ఖైదీలుగా పట్టుకొనిరి.

ఆకాశగాడుగులసేనలు

మిత్రమండలివారు, ఆకాశగాడుగుల ద్వారా ఎట్టిస్థలములలోనైనను దిగి పోరుటకు సమర్థమైన సేనను విస్తారముగా తయారు చేసిరి. దక్షిణ ట్యూనీసియాలో వివిధజర్మను సేనలమధ్య గల రాకపోకలమార్గములను ఈ విధముగా దింపబడిన సేనలు పాడుచేయుచున్నవి.

విమానదాడులు

బ్రిటిషు మరియు అమెరికనువిమానములు దక్షిణ ట్యూనీసియాలో ముఖ్యస్థానములపై బాంబులు వేసినవి.

టార్పిడోలుగ్రోనిపోవు ఒక్కశత్రువిమానము. మాల్టావద్దకూలినది.

నూతన వ్యవస్థ

జనరల్ ఫ్రాంకో ప్రకటన

రాజరికమును మరల ప్రతిష్ఠించు సమయము

మాడ్రిడ్, డిసెంబరు 8:—

క్రొత్త ఫాలాంగిస్టు సమాలోచనాసభలలో సుపన్యాసించుచు జనరల్ ఫ్రాంకో ఈక్రింది విధముగా చెప్పినట్లు స్పానిష్‌లేఖినీయా ప్రకటించెను.

"లిబరల్" తత్త్వమును ప్రతిఘటించి మనము పోరాడియుంటిమి రష్యాలో అనాగరిక కమ్యూనిస్టు నియంతృత్వ పేర్చడుట గలియుద్ధఫలితములలో నొకటి. మొదట మనులోనికి, తరువాత స్పెయిన్లు ఈ కమ్యూనిస్టు నియంతృత్వమును ప్రతిఘటించి నూతన వ్యవస్థనేర్పరిచిరి. ఈ క్రొత్త పద్ధతులు కేవలము ఒక జాతికి, ఒక దేశమునకు మాత్రమే కొందినవి గావు. నూతన విశ్వాసమున కవి చిహ్నములు. మన చిన్న తనములో ప్రాత 'లిబరల్' తత్త్వము ప్రపంచమంతట వ్యాపించియుండెను. ఈ తత్త్వమెంత బూటకమో మనకు తెలిసియే యున్నది. ఈతత్త్వమును ప్రతిఘటించుటకై ఈ క్రొత్తపద్ధతు లవలంబింపబడెను. క్రొత్తగా నేర్పడి, అభివృద్ధిపొందుచున్న మన పరిక్రమములను, వ్యవస్థలను భగ్నము నాశముచేయు నవశాశముండుటచే, మనము హెచ్చరికతో నుండవలెను. నూతనముగా నేర్పడిన మన రాజకీయవిధానను స్పెయిను కీర్తి ప్రతిష్ఠలకును, సర్వసంపదాయములకును అనుగుణముగా నున్నది. ఈవిధానము సరళముగా జరగకుండ చేయుటకు ప్రాత రాజకీయవర్గములవారు గావించు ప్రయత్నములను మనము ప్రతిఘటింపవలెను.

రాజరికము మరల నేర్పడు సమయము

"స్పెయినుకు ఘనతను, కీర్తిప్రతిష్ఠలను చేకూర్చి, మన దేశములో పారంపర్యముగా వచ్చుచున్న పద్ధతిని తిరిగి ప్రతిష్ఠించవలసి ప్రస్తుత ప్రభుత్వము తన కర్తవ్యమును పూర్తిగా నెరవేర్చినట్లు కాదు. కాని పారంపర్యంగా వచ్చుచున్న రాజరికము జాతీయవిప్లవ స్వరూపమున కనుగుణముగా నుండవలెను. (దీర్ఘ కరతాళధ్వనులు)

గోరుచుట్టుపై రోకటిపోటు

రాజప్రతినిధి కాలపరిమితి హెచ్చింపుపై సి. ఆర్. అభిప్రాయం

(ప్రత్యేకవిలేఖరి)

బెజవాడ, డిసెంబరు 9:—

అలహాబాదు నిష్కర్షసమావేశానికి ఢిల్లీ మీదుగా పోతున్న సి. రాజగోపాలాచారిగారిని, డా॥ సుబ్బరాయన్‌గారిని ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి బెజవాడ ప్లాటుఫారంమీద కలుసుకొని, వైస్రాయి కాలపరిమితి హెచ్చింప జేయుటాన్ని గురించి యేమిచెపుతారని సి. ఆర్. గారి నడుగగా అది గోరుచుట్టుపై రోకంటిపోటు గా ఉన్నదనిరి.

నిష్పక్ష సమావేశము

నిష్పక్ష సమావేశం మూలంగాయేమైనా లాభముంటుందా అని అడగ్గా తమకు ఆశలేదనిరి అని సి. ఆర్ గారు చెప్పి యేమవుతుందో వేచియుండుమనిరి.

బెజవాడకు ఆహ్వానం

సి. ఆర్ గారిని తిరుగు ప్రయాణములో బెజవాడలో దిగి తమ రాజకీయాభిప్రాయాలను బెజవాడ ముస్లిములకు లెఖపవలెనని ఒక ముస్లిం వర్తకుడు తొరగా అలహాబాదు చర్చల మూలంగా యేదైనా శుభం గలిగేటట్లయితే తప్పకుండా బెజవాడలో దిగి ముస్లిములతో సంప్రదిస్తానని చెప్పిరి.

సి. ఆర్ గారు పదిరోజులలో తిరిగి రావచ్చు.

డాకరు

మిత్రరాజ్యాలకు వశపరుపబడినది

ఫ్రెంచిగవర్నరు జనరలుతో ఒడంబడిక వివరాలు

ఉత్తరాఫ్రికా, డిశెంబరు 8:—

ఉత్తరాఫ్రికాలోని ఫ్రెంచివారిదగు డాకరురేవు మిత్రరాజ్యాలకు వశపరచబడినదని ఉత్తరాఫ్రికాలోని అమెరికను సేనాధిపతి యగు జనరలు యీసేనుహోవరుగారు, నేడు ప్రకటించిరి.

డాకరులిమయములో పశ్చిమాఫ్రికాలోని ఫ్రెంచి గవర్నరు జనరలు యీసేనుహోవరుగారి కొకఒడంబడిక వ్రాసియిచ్చెను. అక్షరాజ్యాలను ప్రతిఘటించుచు యుద్ధము చేయుటకు మిత్రసేనలకు తోడ్పడ అంగీకరించెను. ఉత్తరాఫ్రికాలోని ఫ్రెంచి హైకమీషనరు అడ్మిరలు డార్లనకు తాను పూర్తిగా తోడ్పడునట్లుగను అడ్మిరలు డార్లను యొక్క ఉత్తరులకు తాను లోబడి ప్రవర్తించుటకును వారు అంగీకరించిరి. అచటనున్న విమానాశ్రయములను నౌకాశ్రయములను మిత్రసేనలు పూర్తిగా ఉపయోగించుకొనవచ్చునని, పశ్చిమ ఆఫ్రికాలోని మిత్రరాజ్యాలనావలన్నియు మిత్రరాజ్యాల వినియోగమునకై విడుదల చేయబడును. అచట నిర్బంధితులుగా నున్నవారు కూడా విడుదలచేయబడుదురు అచటి ఫ్రెంచి యుద్ధనౌకాదళమునున్ను సాధారణ నావలును ఏ విధముగా ఉపయోగించవలెనో డాకరులో జరిగిన సభాసమావేశములలో నిర్ణయింపబడును.

ఫ్రెంచి పశ్చిమాఫ్రికా గవర్నరు జనరలు అను బాయిసనుగారు ఫ్రెంచి ఉత్తరాఫ్రికా హైకమీషనరను అడ్మిరలు డార్లనకు తోడ్పడుటకు అంగీకరించుచు డాకరులో మిత్రరాజ్యాలవారికి డాకరును ఉపయోగించుకొనుటకు హక్కులు అధికారములు ఇవ్వబడెను.

డార్లనువల్ల అపాయం

స్వతంత్ర ఫ్రాన్సుప్రముఖుని హెచ్చరిక

లండను, డిశెంబరు 7:—

స్వతంత్ర ఫ్రెంచిప్రముఖులగు కౌట్రూగారిట్లు చెప్పిరి:—

"మొరాక్కో ఆల్జీరియాలమీదుగా ట్యూనీసియాకు వచ్చు మిత్రమండలి సష్టయిన డార్లనకు డార్లనువల్ల విషమమునైనను అపాయము ఘటిల్లవచ్చును.

ఇటాలియను నౌకాదళము తోడ్పడుటకు సిద్ధముగా లేనందువల్ల మధ్యధరాసముద్ర తూర్పుభాగంలో జర్మనులు విజృంభింపజాలరు. ఇచ్చట సైప్రెసును పట్టుకొనుట చాలాకష్టము."

బ్రిటను అమెరికాలలోని రష్యను రాయబారులను డార్లనుతో ఒడంబడికకు అనుమతి తెలిపిరి. మొన్నటివరకు జర్మనులకనుకూలముగా నున్న డార్లనుగారికి ఆధిపత్యమొసగుట జర్మను ఆక్రమితదేశాలవారికి ఉత్సాహము కలిగింపదని వారు చెప్పిరి.

ఆర్ ఫౌంటెన్ కలాలు

వాటికవే సాటి.

పేరొందిన యీ కలాల క్రొత్తస్టాకులు యిప్పుడే వచ్చినవి. 14-క్యారెట్ పైక లేక మీడియం బంగారు పాళీలు, ఆకర్షణీయమయిన వివిధ రంగులుగల హోల్డర్లతో అన్నిమాడల్సు సిద్ధంగా వున్నవి.

"మైనరు"
సాధారణరకం రూ. 10/-
సిల్వర్ రూలీ, గోల్డు బ్రాండి,

"సెయిలర్"
సాధారణరకం రూ. 8/8
ఈబోని మాత్రమే.

"మేజర్"
సిరాకనిపించేది రూ. 17/8
బర్డండి ఆకుపచ్చ, లేక బూడిదవర్ణం.

"కాంపిటేషన్"
సెల్ఫు ఫిల్లింగు రకం రూ. 15/-
నలుపు మాత్రమే

"మెంట్ మోర్"
పెద్దసైజు — సాధారణరకం —
అదనంగా పెద్దపాళీతో,
బ్లాక్ బ్లూ లేక డార్కుగ్రే
రూ. 21/8

పి. ఆర్. అండ్ సన్సు లిమిటెడ్
మౌంటురోడ్డు
మద్రాసు
మరియు
ఉదకమండలము

మీ రెప్పుడయినా అంబికా 'టీ'ని రుచి చూచారా?

లేకపోతే యిప్పుడైనా యెందుకు చూడకూడదు?

అంబికా 'టీ'
రుచికి, రంగుకు, నాణ్యానికి ప్రసిద్ధి కెక్కింది.
ఒకమాటు వాడితే మీకే తెలుస్తుంది.
మీసేవలో,

ఇతర వివరాలకు వ్రాసుకొనుడు:—
అంబికా వాలీ ఎస్టేటు, కతారిపోస్టు, నీలగిరిస్.

ఉచితము

అందము, డిజైను, వర్ణము, కాంతిలోను కీవలం బంగారాన్ని పోలియుండు మా స్టెర్లింగ్ న్యూగోల్డుతో చేయబడిన అభరణాలను అమ్మండి, పెట్టుబడి లేకుండా, సులభాయాసంగా లాభము రు 10/-లు గడించుకొనగోరువారు, ఒక జత గాజులు, ఒక జత చెవిపోగులు, ఒక జత ఉంగరాలు, ఒక జత చెవిపైపోగులు, ఒక జత గుండీలు కలిగిన శాంపిలు సెట్టుకై వ్రాసుకొనుడు. పోస్టేజి తదితర ఖర్చులకుగాను ముందుగా రు. -/13/- లు స్టాంపులను పంపవలెను. ఏజన్సీ సరతులు, వివరాలు ఉచితంగా పంపబడును S (2-94)

STERLING NEW GOLD CO.,
(A. Pt.) P. B. 262, LAHORE.

MATRIMONIAL

"శతరుణవయస్కుడును, పట్టభద్రుడును నూలెకరముల భూవతి గలిగిన భూస్వామికి సుందరవతి యను నినోగి బ్రాహ్మణవధువు కావలయును. వివరము తీసినవి చిరునామానుండి బడెయగలరు. వి. వరసింహారావు, కమలాపురము, టప్పాఖానా, నెలకొండపల్లి, తాలూకా ఖమ్మం, నైజా."

నోటీసు

అమలాపురం సబు కోర్టులో
O. S. 46/30 E. P. 489/41

వాదులు:-కగేళ్ళ శివరామరాజుగారు వగైరాలు.

ప్రతివాదులు:-కగేళ్ళ సూర్యరాజుగారు వగైరాలు.

ఈ నెంబరులో జప్తు చరాస్థి వేలం విక్రయ మరతులు నిర్ణయించే నిమిత్తం 17-12-42 తేదీకి వాయిదా వేసినారు. కావున ఆక్షేపణ యున్నయెడల పదవ తేదీ మగల 10.30 గంటలకు కోర్టుకు హాజరయి తెలియపర్చుకోవలెను.

అమలాపురం, 7-12-42. } జి.ఎస్. హరిశ్చంద్రుడు వాద్లు వకీలు

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను

ఇందుమూలముగా తెలియపరచునదేమనగా, 1943 సం॥ మార్చి నెల 31-వ తేదీతో అంతమగు 1942-43 సం॥లో మిగిలి కాలమునకు, ఉస్తల సరకులను సప్లయి చేయుటకు ది 19-12 డిశెంబరు 17-వ తేదీ గురువారం సాయంత్రం గం 3 ల వరకు మద్రాసు కార్పొరేషను కమీషనరుగారిచే వారి ఆఫీసులో టెండర్లు తీసికొనబడును.

మద్రాసు కార్పొరేషను కమీషనరు వర్సనను అసిస్టెంటు గారివద్ద రూ 1/-లు చెల్లించినయెడల, టెండరు ఫారములు, షెడ్యూలు సప్లయి చేయబడును.

మద్రాసు కార్పొరేషను } ఓ. పుల్లారెడ్డి,
ది 8-12-1942. } కమీషనరు.

ప్రకటన

ఇందుమూలముగా యెల్లరకు తెలియజేయునదేమనగా, హైదరాబాదు డక్కన్, దరూరుతాలూకా, సోమపురం, సురుకుపల్లి గ్రామములవగైరా తాలియరావు పట్వారిగారి కుమార్తె శాంతాబాయి పట్వారి తదనంతరం ఆమె ఉత్తరాధికారులైన నన్ను ట్రస్టుసర్టిఫికేటు ఉద్దేశ్యంతో ఆస్తి ఆక్రాంతము చేయ తలపెట్టినందున పరస్త్రీ ఆక్రాంతములు ఏమాత్రము నాదాలైనదు కావేరవు.

ఎం. ఎస్. సుబ్రహ్మణ్యరావు,
శాంతాబాయి పట్వారి భర్త,
సోమవరంగ్రామం, దరూర్ తాలూకా.
పోస్టు అడ్రసు-1112, వెస్టు మెయిన్ వీధి, తంజావూరు.

కావలెను

ఆంధ్ర విశ్వవిద్యాలయం

కటర్నరు మెకానికు-రు 40-1-50 ల జీతముపై కావలెను. స్థితి ఇంగ్లీషు చదువగల్గి, అర్థంచేసుకొనగలుండవలెను. ఫైలింగు, ఫిట్టింగులు, రివెటింగు, మేషరు, మిల్లింగు యంత్రములపై కోరుకుపని ఫోర్జింగు, బ్రేజింగ్, తదితరములకు సంబంధమైన సాధారణ మెషిన్ పనులు చేయగల్గియుండవలెను. మద్రాసు టెక్నికల్ స్కూలువంటి టెక్నికల్ ఇన్స్టిట్యూషన్‌లలో శిక్షణపొంది సర్టిఫికేటు పొందినవారికి అధిక్యమివ్వబడును. దరఖాస్తులు, వివరములుగల దరఖాస్తుదారులు తమ ఇష్టప్రకారం తమ పని చూపు యిష్టపడవలెను. ది 19-12 డిశెంబరు తేదీ లోపుగా ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారుగారు, గుంటూరుకు వరకు చేసుకొనుడు.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥మార్గశిరము తృతీయ 1943 సం॥ డిసంబరు 10 గురువారం

సూ॥ తృ రా 1-14 ఉపా సా 6-11వర్జ్యం రా 1 35 మొ 3-4 కు.

శు॥ చతుర్థి డిసంబరు 11 శుక్రవారం

సూ॥ చ ల 10-54 ఉపా సా 4-32 వర్జ్యం రా 8-14 మొ 9-44 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ డిసంబరు 9 తేది బుధవారము

అసహాయులు

"ఆదర్శాలు, లక్ష్యాలమాట అలావుంచి, భారతవర్షం సంపూర్ణమైన సర్వతోముఖాభివృద్ధి చెందవలెనంటే దేశానికి స్వాతంత్ర్యం అత్యవసరం. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల్లోనూ, దీర్ఘకాలం వాణిజ్యరంగంలోనూ నే గడించిన అనుభవాన్ని బట్టి నాకీ విశ్వాసం కుదిరింది..... నమ్మండి; నామట్టుకు నేను ఈ వుద్యోగం స్వీకరించింది దీనిలో ఏదో బావుకుందామని కాదు; అధికారానికి మురిసీ కాదు..... వుద్యోగానికి తిలోదకాలిచ్చి అనధికారిగా నేను మీతోబాటు వుండటం దేశానికి క్షేమకరమని భావించిన మరుక్షణం అట్లా చెయ్యటానికి వెనకాడను." భారత ప్రభుత్వపు వాణిజ్యశాఖా సభ్యులు శ్రీ నలినీరంజన సర్కారుగారు బొంబాయిలో భారతవాణిజ్యసంఘం షారి సన్మానపత్రానికి సమాధానం చెబుతూ అన్నమాటలు పైన ఉద్ధరించబడినవి.

భావలోనూ, భావంలోనూ ఈ మాటలు అకలంకమైన దేశభక్తినీ, అపరిశమైన త్యాగశక్తిని మనకండ్లయెదట ప్రత్యక్షం చేస్తున్నవి. శ్రీ సర్కారుగారి దేశభక్తినిగాని, అవసరమైనప్పుడు దానిని ప్రకటించటానికి వచ్చిన త్యాగశక్తినిగాని మేము సంశయించటంలేదు. ఐతే, సర్కారుగారి యొక్కా, కార్యనిర్వాహకవర్గంలోని వారి సోదరభారతీయ సభ్యుల యొక్కా విచేకాన్నీ, ప్రస్తుతం వారవలంబిస్తున్న విధానాన్ని మేము ప్రశ్నించకతప్పదు. దేశంలో ఏర్పడిన రాజకీయప్రతిష్టంభనాన్ని గురించి తమకంటె ఎక్కువగా విచారించేవారుండరనీ, దీనిని పరిష్కరించటానికి తమకు కొన్నిప్రతిబంధకాలున్నవనీ వాణిజ్య సభ్యులన్నారు. 'మేము ఏపని చేసినా భారతప్రభుత్వ చట్టానికి లోబడి ప్రవర్తించవలసి వుంటుంది. కార్యవర్గసభ్యులు ఒకే రాజకీయ పక్షానికి చెందినవారు కాకపోవటం వల్ల ఎవరికి తోచిన పరిష్కార విధానాన్ని వారు అనుసరిస్తారు.' ఈ కారణాలవల్ల రాజకీయ సమస్యాపరిష్కారానికి గానుతాము చేయగలిగింది చాలా స్వల్పమని శ్రీ సర్కారుగారంగీకరించారు. వీరాడిన మాటలను బట్టి రాజప్రతినిధి కార్యనిర్వాహక సభ్యులు ఎలాంటి నిస్సహాయ స్థితిలో వున్నారో, వీరిస్థితి ఎంత శోచనీయమో కూడా ద్యోతకమవుతుంది. ఒక్క విషయంలో నైనా రాజప్రతినిధి తమ అభిప్రాయానికి విరుద్ధంగా చరించలేదని ఇదివరలో సర్ ఫిరోజ్ ఖాన్‌నూన్, సర్ జ్వాలాప్రసాద్ శ్రీవాస్తవ తమ గొప్పను తాము చాటుకొన్న దానికిన్నీ, నలినీరంజన సర్కారుగారు బయటపెట్టిన స్థితికిన్నీ ఎంతో అంతరం వున్నది. శ్రీ సర్కారుగారు చిత్రించిన చిత్రాన్ననుసరించి కార్యనిర్వాహక సభ్యులలో—అదులోనూ ముఖ్యంగా భారతీయులలో—సమష్టి బాధ్యత గానీ, సంయుక్త భావకల్పనగానీ లేదనీ, ఎవరికి వారే యమునాతీరే అనిగాని పిదితమౌతుంది. ఒకరికొకరికి పొంతన లేని ఈ పంచకూళ్ల కషాయం ప్రభుత్వాన్ని ఏవిధంగా సర్వహించగలుగుతుందో, ప్రజల నేవిధంగా వుద్ధరించగలుతుందో సందేహాస్పదమే. ఇక భారతప్రభుత్వచట్టమున్నదికాత్తగా పుట్టలేదు. శ్రీ సర్కారు ప్రభృతులు వుద్యోగాన్ని స్వీకరించేముందే ఆ చట్టం అమలులో వున్నది. ఆ చట్టంయొక్క ఆవరణలోపలనే తాము దేశాని కేదో త్రవ్వ తలకెత్తగలమని కదా మన సోదరులీ పదవులను స్వీకరించింది? ఈ చట్టానికి లోబడి సాధించ గలిగిందియావత్తూ సాధించామని శ్రీ సర్కారుగారుగాని వారితో డిసభ్యులుగాని చెప్పగలరా? శాసనోల్లంఘనం ప్రారంభించకపూర్వమే కాంగ్రెసు నాయకులందరినీ జైదుంలో వుంచటం, కాంగ్రెసు సంస్థలను అక్రమసంఘాలుగా నిషేధించటం, అది మొదలు ప్రజలమీదను, పత్రికలమీదను నిర్బంధ విధాన మహారథాన్ని స్వచ్ఛందంగా సాగిపోవ నివ్వటమూ ఈ సమస్యలన్నిటికి మేమిప్పుడు తొవ్వకరావటంలేదు. (పైకేవో కారణాలు చెప్పినా సర్ సి. పి. రామస్వామి అయ్యరు రాజీనామా పెట్టటానికి ఈ వ్యవహారంలో ప్రభుత్వవిధానాన్ని ఆమోదించకపోవటమే అసలు కారణమని నమ్మేవారు కొందరు లేకపోలేదు.) హిందూ మహానాయకుడైన డా॥ శ్యామప్రసాద ముఖర్జీకిగానీ, ఏ పార్టీకి చెందని శ్రీమాన్ సి. రాజగోపాలాచారికి గానీ గాంధిమహాత్ముణ్ణి సందర్శించటానికి రాజప్రతినిధి అనుమతి నిరాకరించాడుగదా! నిరాకరించటమే గాక పైపెచ్చు, ఇది నా నిర్ణయమే కాదు, నా ప్రభుత్వం యావత్తూ దీని నామోదించిందన్నాడుగదా! కార్యనిర్వాహక వర్గంలోని భారతసభ్యులు ఇందు కేం సమాధానం చెబుతారు? అంతకంటె సుళువైన విషయం. మధ్యరాష్ట్రాలలో చిమూరులో జరిగిన 'దురంతాల' విషయమై నిష్పాక్షికమైన విచారణ జరపవలసిందిగా ఆరాష్ట్రప్రజలు ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేసుకున్నారు. సేవాగ్రామాశ్రమవాసి, మహాత్ముని అంతేవాసి ప్రొఫెసర్ భన్సాలిగారు ఈ విచారణకోసం కఠోరమైన ఉపవాసదీక్ష బూని వున్నాడు. వీరితోబాటు నాగపూరులో విశిష్టులగు సోదరీమణులు మరికొందరు కూడా ఉపవసిస్తున్నట్టు వింటున్నాం. చిమూరు ప్రజల సంక్షోభాన్ని గురించి న్యాయమైన విచారణను కూడా జరిపించలేరా కార్యనిర్వాహకసభ్యులు? ఈ రెండు విదర్శనాలు చాలవా రాజప్రతినిధి సభలోని భారతీయసభ్యుల శక్తి సామర్థ్యాలు తెలుసుకోటానికి? దీనిబట్టి 'మేము చేయగలిగింది చేస్తున్నాం. చెప్పటానికి మాత్రం వీలులేదు' శ్రీ సర్కారుగారన్న మాటలు ప్రజలను తృప్తిపరచలేవు. రాజప్రతినిధి తమ సలహాను కోరిన సందర్భాల్లో మాత్రమే మేము రాజప్రతినిధికి సలహా యిస్తామని స్టేటుకౌన్సిలు సభలో ప్రభుత్వ సభ్యుడు సర్ మహమ్మద్ ఉస్మాన్ గారు బహిరంగంగా, నిస్సంకోచంగా, అరమరాభ్యంతరాలు లేకుండా అంగీకరించారు. మొత్తంమీద రాజప్రతినిధి కార్యనిర్వాహక సభ్యుల స్థితి ఇంతకంటె మెరుగ్గా లేదనీ, శ్రీ ఆణే, శ్రీ సర్కారులవంటి ఏ లేశమో జాతీయాభిమానం వున్నవారు కూడా, బ్రిటనులో చర్చిల్ మంత్రివర్గానికి కార్మికసభ్యులవలె లోబడిపోయినారనీ అనుకోవటంలో విపరీత మేమీ లేదు.

వెలికీల్యాకీవద్ద బ్రహ్మాండమగు యుద్ధము

పట్టణము రషియనుల వశమగు పరిస్థితి

రషియను పురోగమనవేగము తగ్గుటకు కారణములు

మాస్కో, డిసంబరు 8:—

స్టాలెన్స్కు రంగంలో వెలికీల్యూకీవద్ద యుద్ధము తీక్ష్ణమైనదనియు, ఆనేక రైలుమార్గములు కలియు స్థలమగు ఈ పట్టణమును జర్మనులు ఖాళీచేయక తప్పని పరిస్థితి ఏర్పడుచున్నదనియు రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

స్టాలెన్స్కు రంగం

మాస్కో, డిసెంబరు 8:—

వెలికీల్యూకీని పట్టుకొనుటతో రషియను లూరుకొందురని తలచుట పొరపాటు.

ఆ తర్వాత, కీవునుండి లెనిన్గ్రాదుకు గల రైలుమార్గమును స్వాధీనపరచుకొనుట, వారి సంకల్పము.

వెలికీల్యూకీవద్ద చుట్టు ముట్టబడిన శత్రుసేనను రషియనులు పరిమార్చుచున్నట్లు రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతములో కలదు.

గడ్డకట్టిన మంచుపై యుద్ధం

వెలికీల్యూకీ యుద్ధములో మంచుగడ్డల మీద నడచి యుద్ధముచేయగల రషియను సైనికదళములు (వీటికి స్కైట్రూప్సు అని పేరు) జర్మనుసేనయొక్క పార్శ్వభాగమున నున్న టాంకుల వెనుకకు చేరి, వాటిని నాశన మొనరించెను. ఇచ్చట విజయము చేకూర్చుటకు రషియను సైనికదళము లే సాధన భూతము కాగలవు అవి ఉపయోగించు ఫిరంగులు అతిశక్తిమంతమైనవి. అతిసమీపమునకువచ్చి శత్రుఫిరంగి గుండ్లను వరుసపెట్టి నాశముచేయుచున్నవి.

రెజెవు వెలికీల్యూకీల మధ్య

మాస్కో రంగముయొక్క పడమటి గీతవద్దనున్న రెజెవును వెలికీల్యూకీకిని మధ్య మరికొన్ని జర్మను స్థావరములను రషియను లాక్రమించిరి. రెజెవుకు పడమర ఈవిధముగా జరుగుచున్న భయంకర యుద్ధంలో, పోరు నచోట్లను తిరిగి రాబట్టుకొనుట జర్మనుల ఉద్దేశ్యమైయున్నది. కాని, వారి తిరుగుదాడులు యెందుకును అక్కరకు వచ్చుటలేదు. కేవలము ఫలశూన్యములగుచున్నవి. అనవా కొంత స్థలమును వశపరచుకొన్నను, మరునిమిషమున దానిని మరల కోల్పోవుట తప్పుటలేదు. 500 మంది సైనికుల తోకొన్ని చోట్లలోను, కొన్నిచోట్లలో నిండు పటాలముతోను జర్మనులు రషియనుసేనపై ఎదురుతిరిగి.

రషియనుల కాటంకములు

మాస్కోరంగం చివ్వర నున్న రెజెవు వ్యాస్మాలనుండి, వెలికీల్యూకీవరకు, స్మాలెన్స్కు రంగంలో గల విస్తారమగు ప్రదేశమును ఆక్రమించుకొనుట, రషియనుల ఉద్దేశ్యము. రెజెవు, వెలికీల్యూకీలు తమచేతికి వచ్చినచో ఈపని ముగించుట కెక్కువ కాలము పట్టదు. వెలికీల్యూకీ జర్మనులచేతిలోనుండి జారిపోవుస్థితిలోనున్నది. కాని రషియనుల శీఘ్రపురోగమనమునకు రెండు ఆటంకము లేర్పడినవి. వారి టాంకులను నాశనము చేయుటకై అవి వచ్చుమార్గమున జర్మనులు కనబడకుండ ఉంచిన ఫిరంగుల సమూహములు మొదటి ఆటంకము. నేల మీద పేరుకొన్న మంచుతో జర్మనులు నాటిన మందుగనులు కప్పబడుటవల్ల వాటి ఉనికి తెలియకుండ ఆ దారిని రషియను టాంకులువచ్చి వాటిని తాకగానే అవి పేలి టాంకులను తునుకలుగా పేల్చివేయుచున్నవి. ఇది మరొక ముఖ్యమైన ఆటంకము.

విమానవిధ్వంసక ఫిరంగులనుగూడ జర్మనులు టాంకువిధ్వంసము నిమిత్తం ఉపయోగించుచున్నారు. మంచుగడ్డపై యుద్ధము చేయు నేర్పుగల సైనికదళములు వీరికికూడ కలవు.

ఇంకను కొన్నిరోజులే యుద్ధముజరుగుటకు వీలు

చలికాలము బాగా ముదిరినతర్వాతి సేనలు కదలుటకును యుద్ధము చేయుటకును వీలుండదు. ఆలోగా వే వీలైనంతవరకు కార్యము చక్కపెట్టుకొనుట రషియనుల యోచన.

పహస్కోరంగం

మాస్కో, డిసంబరు 8:—

రెజెవు-వ్యాస్మా రైలుమార్గము మీద రెండు శత్రుసైనికదళములు నిర్మూలనమైనట్లు రషియను ప్రకటన తెలుపుచున్నది. ఒకకొండకొరకు తీవ్రమైన పోరాటము కొనసాగెను. 700 మంది జర్మనులు మరణించిరి.

స్టాలిన్గ్రాదు రంగం

డాన్‌నది వంపుయొక్క తూర్పు వైపున శత్రుసేన, టాంకు దళముల సహాయముతో, రషియనులపై తిరుగుదాడులు సాగించెను. కాని రషియనులు వీటిని మరలించి నిలవద్రొక్కుకొనిరి. వీరుజర్మనుల మొదటి రక్షణ శ్రేణిని ఇదివరకే ఛేదించుటవల్ల ఇప్పుడు రెండవ రక్షణ శ్రేణిని ఛేదింపజూచుచున్నారు.

నగరములో ఉత్తరభాగమున ఫ్యాక్టరీల ప్రదేశంలో శత్రురక్షణలను భగ్నము చేయుటలో రషియనులు ఎడతెరిపిలేకుండ పని చేయుచున్నారు.

స్టాలిన్గ్రాదు పడమటనుమన రషియనులు తమకెదురుతిరిగిన జర్మనులను నెట్టుకొనుచు నిరాటంకముగా పురోగమనము సాగింపగలిగిరి. సుమారు 900 మంది జర్మను సైనికులను హతముచేసిరి.

బాకు వద్దకు

డాగేస్తానుపుకును వాల్గానదీమధ్యనర్మ ప్రదేశమందు కురియుచుండుటవల్ల ఉభయపక్షములలో ఎవరును ఎక్కువగా యుద్ధము చేయుటకు వీలులేకపోయెను.

"ఈ రంగంలో శత్రుబలము తగ్గినదని తలచి ఏమరియుండుటతప్పు. తోకత్రొక్కిన త్రాచువలె దెబ్బతిన్న జర్మనుసైన్యం, కీడు చేయుటకు తరిగివేయుండును" అని రషియను పత్రికయగు ఇజ్వెస్టియా హెచ్చరిక చేసెను.

కాకసస రంగం

కాకసస తూర్పుభాగమున నాల్చిక్ వద్ద రషియనులే పైచేయిగావుండి యుద్ధపాటవమును కనబరచుచున్నారు.

మిత్రమండలి సమాలోచనలు

సంతృప్తికరముగా జరుగుచున్నవి

ప్రధాని చర్చిలు ప్రకటన

లండన్, డిసంబరు 8:—

చీనా, రష్యా, బ్రిటిష్ ప్రభుత్వముల వారు క్రమముతప్పకుండ పరస్పరము ఆలోచించుకొనుటకు గల యేర్పాట్లు యింకను మీకు సంతృప్తిపరిగించుచున్నవా? అని కామన్స్ సభలో చర్చిలుగారి నడుగగా, ఆయన యిట్లు బదులు చెప్పెను:—

నిరంతరము, సన్నిహితముగ సమాలోచనలు జరుగుటకై సాధ్యమైనదంతయు చేయబడుచుండెనని నాకు సంతృప్తికలిగినది.

ఒక సుప్రీం కౌన్సిలుండి శత్రువుపై విజృంభించుటకు సంబంధించిన అన్ని విషయములలోను సమాలోచనలు జరిగియుండినవో ఉత్తర ఆఫ్రికాలో కలిగియుండిన కొన్ని కష్టములు తొలగిపోయి యుండెడివని లేబర్ పార్టీ సభ్యుడగు అమూరికి చీకటి సూచింపగా, అందులో సత్యాంశమాత్రము లేదని ప్రధాని బదులు చెప్పెను.

సుప్రీమ్‌వార్ కౌన్సిలు (మిత్రమండలి యుద్ధసంఘము) స్థాపించు సూచనమీయబడినప్పుడు తానొప్పుగియుండిన ప్రత్యుత్తరములకుమించి తాను చెప్పవలసినదేమియు లేదని ప్రధాని చెప్పెను.

బూనావద్ద విమానయుద్ధం

జపాను క్రొత్తసేనలకు దిగవజాలకపోవుట

జపానుయుద్ధనౌకలు తిరిగి తరిమివేయబడెను

న్యూఢిల్లీ, డిసంబరు 9:—

బూనావద్ద జపానుసేనలు తీవ్రంగా ఎదురుదాడి సాగించెనుగాని, వెనుకకు తరిమివేయబడెను. ముట్టడింపబడిన జపాను సైన్యముపై మిత్రవిమానాలు తీవ్ర విమానదాడి సాగించి శత్రువును బాధించుచున్నవి.

6 జపాను డెస్ట్రాయరు నావలమీద జపాను సైన్యములను తీసికొనివచ్చి బూనా గోవా ప్రాంతములలో దింపవలెనని జపానువారు ప్రయత్నించిరి. ఈ విధంగా జపానువారు ప్రయత్నించుటకు కారణ మేమనగా, బూనా-గోవాలో చిక్కుపడియున్న జపానుసేనకు సహాయార్థంగా క్రొత్తసేనలను దింపవలెనని ప్రయత్నించిరి. మిత్రవిమానాలు ఆ నావమీదకు వాడివేడిగా ఒక్కొక్కటాంబు 500 పౌనుల తూకంగలది ప్రయోగించిరి. అటువంటివి 2 బాంబులు, 1 డెస్ట్రాయరు నావమీద పడి ఆనావమీద పెద్ద మంటలు లేచెను. మిగిలిన నావలు పారిపోయెను. ఇదివరకు 4 పర్యాయములు జపానువారు క్రొత్తసేనలను దింపుటకు ప్రయత్నించగా అందువల్ల 1 క్రూయిజరున్ను, 4 డెస్ట్రాయరులున్ను వారివి నాశనమైనవి.

కొన్ని ఆస్పత్రులమీద జపాను బాంబులు

జపాను పైమానికులు మిత్రపక్షమువారి ఆస్పత్రుల మీద బాంబులను వేసి కొందరు డాక్టరును రోగులను చంపిరి. ఇది కేవలము అంతర్జాతీయ యుద్ధధర్మములకు విరుద్ధమైయున్నది.

బూనావద్ద విమానయుద్ధం

నిన్న బూనావద్ద జరిగిన విమానయుద్ధంలో 18 జపానువిమానాలు పడగొట్టబడెను. ఇతరరంగములలో మరికొన్ని జపాను విమానాలు ధ్వంసమైనవి. నిన్న మొత్తంమీద 21 జపానువిమానాలు ధ్వంసమైనవి.

30 జపానువిమానాలు వచ్చి పోరాడెను. వీనిలో 18 బాంబర్లు, 8 డైవు బాంబర్లు 12 పోరాటవిమానాలు కలవు. కాని యీ విమానాలను మిత్రవిమానాలు అడ్డగించి పోరాడెను.

కలకత్తాలో మళ్లీ అల్లరులు

(*)

ట్రాముబండ్లకు తపాలపెట్టెలకు నిప్పు

హితవాదపత్రికపై ఉత్తరువు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, డిశంబర్ 8:—

చాలారోజులు శాంతంగా గడచిన తరువాత మళ్లీ యీ దినం సాయంత్రం కలకత్తా నగరం ఉత్తరభాగమున అల్లరులు జరిగెను. ముఖ్యముగా ట్రాముబండ్లు తపాలాపెట్టెలు తగులబెట్టబడెను.

నీమిటోలాలో మూడు ట్రాముబండ్ల మీద మండెడు పదార్థములుగల బుడ్లను పడవేసి నిప్పంటించిరి. బుడ్లు విరిగినపుడు పెద్ద ప్రేలుడుధ్వని వినవచ్చెను. ట్రాము పనివారు తొందరగా మంటలను యిసుకను చల్లి ఆర్పిరి. ఒక డ్రైవరుకు కొద్దిగా గాయాలు తగిలెనని తెలుస్తున్నది.

కారన్ వాలిస్ వీధిలో మరొక ట్రాము బండిమీద టపాకాయలను పడవేసి తగులబెట్టిరి. ఫైర్ ఇంజనువచ్చి నిప్పును ఆర్పెను. ఈ మార్గములలో బండ్ల రాకపోకలు కొంతసేపు ఆగిపోయెను.

బుర్రాబజారు హాట్కాలా తపాలాఫీసులలో టపాపెట్టెలలోని జాబులు బంగాలు నేడు కాల్చివేయబడెను.

తపాలాపెట్టెకు చిచ్చు పెట్టబడెను

బరంపురం (బెంగాలు) డిసెంబరు 7:—

చిచ్చుపెట్టిన కారణమున భాగ్రా ప్రధాన తపాలాఫీసులో టపాపెట్టెలోని జాబులు బంగీలు నవంబరు 5 తేదీని కాలిపోయెను.

పంజాబులో కాంగ్రెసువారి విడుదల

లాహోరు, డిశంబరు 8:—

షాపూరు జైలులో నేర్పరక్షణనిబంధనల క్రింద నిర్బంధములోనున్న లాహోరు జైలీ ప్రతాప్ పత్రిక యజమాని శ్రీ మహాశక్తి గారిని ఆతనికుమారుడు శ్రీ కే. నరేంద్రగారిని విడుదల చేయుటకు పంజాబు ప్రభుత్వము పుత్తరువులు జారీచేసినట్లు తెలుస్తున్నది. ఏ కారణములవల్ల వారి విడుదల పుత్తరువు చేయబడెనో తెలియకున్నది. ఇంకా మరికొందరు కాంగ్రెసువాదులను విడుదలచేసేందుకు ప్రభుత్వము ఆలోచిస్తున్నదని కూడా తెలుస్తున్నది.

మదరాసు ఫిలిం సెన్సారు బోరు

మదరాసు, డిసెంబరు 8:—

మదరాసు ఫిలిం సెన్సారుబోర్డుకు యీ క్రిందివారు జరుగబోవు వత్సరమునకు సభ్యులుగా నియమింపబడిరి. సెన్సారుపురి పోలీసు కమిషనరు (అగ్రాసనుడు) వ్రేమను స్టాఫ్ ఆఫీసరు ఫోర్టు సెంటుజార్జి, యుద్ధప్రచార అధికారి శ్రీ యం. సి. రాజా, డబ్ల్యూ. వైస్ మహ్మద్ యూసఫ్ సేట్, యం. అన్కరాలి, శ్రీ యస్. వి. విజయరాఘవాచార్, శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం, శ్రీ బి. వెంకట్రామచెట్టి, అబ్దుల్ లతీఫ్ ఫరూకీ, మిసిస్ మీనాంబాళ్ శివరాజ్, మిసిస్ కృష్ణమూర్తి, శ్రీ టి. జి. సింగారవేలు, శ్రీ జి. బాపయ్యచౌదరీ, ప్రొ. సి. డి. రాజేశ్వరన్, శ్రీ వై. రావు, శ్రీ కే. యస్ రంగరావుగార్లు.

ఉచితం

మీ స్వస్థానములోనే పెట్టుబడిలేకుండా, తీరికసమయంలో నెలకు రూ 75 లు మొదలు రు 250 ల వరకు గడించగోరువారు పూర్తి వివరాలకు వ్రాసుకొనుడు. ఉచితంగా పంపబడును. N (2-103)

MODERN G. INDUSTRIES,
(A. Pt.) P. B. 203, LAHORE.

వేలంనోటీసు

కాకినాడ డి॥ ము॥ కోర్టులో
O. S. 200/1937 E. P. 220/1942

Between:—

Decree holder:—ముత్తా సీతారామస్వామిగారు. vs

Judgment debtor:—తంత్రవహి సత్యనారాయణమూర్తిగారు.

ఈ నెంబరు వారంటు గ్రంథములో డిక్రీహోల్డరుకు జడ్జిమెంటుడెట్టర్ యివ్వవలసిన ఖర్చులకుగాను జడ్జిమెంటు డెట్టర్‌కు పెదపూడిగ్రామంలో (కాకినాడతాలూకా) వుండుచున్న యు 2-64 ట్లు భూమిని వేలమునకు తీసుకువచ్చుచున్నందున జడ్జిమెంటు డెట్టర్‌కుగల ఆక్షేపణలను తెలియచేయుటకును, వేలపునోటీసు వాయిదా 15-12-1942 కి వాయిదావేశినారు. సదరు తేదీని 11 గంటలకు కోర్టుయెదుట హాజరై తెలియచేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్పుచేయబడును.

కాకినాడ 30-11-42 } ఎం. వి. శాస్త్రి, డిక్రీహోల్డరు తరపు అడ్వకేటు.

మీ ఆరోగ్యమునకు
వెన్నతాచిన
నేతి ఫలహారములు
శ్రీకృష్ణాలంచ్ హోమ్
భోజన, ఫలహారశాల
పవరుపేట, ఏలూరు.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి
కుష్టు - మధు - చర్మ - బొల్లి
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకనిపెట్టి కనకవేలరోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:— (4-65)
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

ట్రూ స్పెరంట్
గ్లిసరిన్
సబ్బు



సుఖప్రదమైన
స్నానానికి
BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY
ఏజంట్లు:
యస్. బేథాయి కొండర్ & కో.,
17, పైథ్‌నీరోడ్డు, కిల్పాక్, మద్రాసు.

లివరైట్సు కంపెనీ
పౌడ్ ఆఫీసు : తణుకు వయా గోదావరి.

FREE
EARN Rs TEN PER-DAY. You can easily earn Rs 10 - per day without any investment in your spare time. No labour. No secrecy. Thousands have been benefitted. Ask for samples. Full particulars sent FREE.
LONDON E. COMPANY
B. 15. INDIA

బహిష్టు తిరిగి ప్రారంభమగుచుండి. సెప్టోలా (రిజిస్టర్డు) ఒక్కరోజులో బహిష్టు ఎక్కువగుట, ఎంతకాలంక్రితం నిల్చినా ఫర్వాలేదు. కర్ష పరిరక్షణకి ఉత్కృష్టమైన మందు. రూ. 2-8-0. బాటిల ఇంక్లీషులో వ్రాసుకోండి.
Dr. B K. BHADURY, Sirajganj. (Bengal) B. A. R.

పెట్టనే బయలుదేరుటకు
ఎక్కువ లైటు కాంతికి
Exide
స్టార్టు చేయుటకు & లైటుకు
Local Agents:—
THE GENERAL ELECTRIC Co, (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore, Coimbatore & Hyderabad.
(655)

అమ్ముకానికి సిద్ధం
పొగాకు థర్మామీటర్లు
అమెరికాలో తయారుకాబడిన పైలరు కంపెనీవారి నాణ్యమైన థర్మామీటర్లు యిప్పుడే వచ్చినవి. వర్తకులకు టోకుధరలకు యివ్వబడును.
THE ANDHRA SCIENTIFIC CO., LTD., MASULIPATAM.

ఎం. అండ్ ఎస్. ఎం.,
మరియు
ఎస్. ఐ. రైల్వేలు.
యుద్ధపరిస్థితులవలన, వచ్చే క్రిస్టమస్, సంవత్సరాది సెలవులకు కన్‌సెషన్‌లుగాని, ప్రత్యేక రైళ్లనడుపాయాలుగాని వుండవని తెలియజేయుటకు విచారించుచున్నాము.

శ్రీ వైకుంఠ ఏకాదశీలకు శ్రీరామకోటి భద్రాచల యాత్ర
ది 12-12-42 సం॥ లేదీ రాత్రి 8 గం॥ లకు ఏలూరు పెద్దస్టేషనునుండి బయలు దేరి రాజమండ్రి చేరి, 18 తేదీ ఉదయం 11 గం॥ లకు రాజమండ్రినుంచి లాంచీలమీద మధురు 10 దినములు భద్రాద్రియాత్ర చేయదలచిరి. ఏలూరునుండి తిరిగి ఏలూరు చేరువరకు భోజనములు, స్టీమరు, భోజనంతో సహా టిక్కెట్టు 1-కి రు 13-8-0. రాజమండ్రినుండి తిరిగి రాజమండ్రి చేరువరకూ డిటో రు 11-0-0. వివరములకు శ్రీభగవత్సార్థ్యాసమాజము, ఏలూరు అని వ్రాయవలెను.
దివాన్‌బహద్దర్ మోతే గంగరాజు,
జమీందారు, ప్రెసిడెంటు.

ప్రతిదినము దంతధావన చేయుటకు ప్రఖ్యాతి వహించిన
బాలాంజనేయ టూత్ పౌడరు
"భాస్కర్ పండ్లపొడి"
విడిపొట్లము 1-కి రు. 0-1-0
కాకినాడ స్టాకిస్టులు : చిట్టూరి రంగయ్య అండ్ సన్సు పనలపూడి సత్యంగారు
రాజమండ్రి స్టాకిస్టులు : అరవ రామస్వామి అండ్ సన్సు ప్రతిపట్టణములో స్టాకిస్టులు కావలెను
వివరములకు, డిస్ట్రిబ్యూటర్లు:- జగదీశ్ & కంపెనీ, కాకినాడ.

నెల్లూరు సమావేశం రాజీప్రయత్నాలకు తోడ్పడదు

బెజవాడ లేక గుంటూరులో సమావేశం జరుగవలెను

గుంటూరులో జరిగిన ఆంధ్రసభ కార్యవర్గ తీర్మానం

శ్రీ పంప్రంగి కేశవరావుగారు ప్రధాన కార్యదర్శి యిట్లు ప్రకటించుచున్నారు:

6-12-42 ఆదివారము పాత గుంటూరులో శ్రీ తిక్కన గ్రంథాలయ భవనమునందు ఉపాధ్యక్షులగు శ్రీ చెట్టి పనసింహులు పంతులుగారి అధ్యక్షతన ఆంధ్రమహాసభ కార్యనిర్వాహకవర్గ సమావేశము జరిగినది. శ్రీ విజయనగరం మహారాజ కుమార్ శ్రీ సర్ విజయగారి కార్యదర్శి శ్రీ పులిగడ్డ సుబ్బారావుపంతులు, మరికొందరు ప్రముఖులు సభకు విచ్చేసుకులుగా వచ్చిరి.

తగాదాల పరిష్కారము

మహాసభా తగాదాల పరిష్కారమును గురించి సర్ విజయగారు ప్రకటించిన విజ్ఞప్తియు, ప్రధానకార్యదర్శి శ్రీ కేశవరావుగారు సూచించిన మరతులును, సర్ విజయగారు శ్రీ కేశవరావుగారికి 5-12-42 తేదీన పంపిన టెలిగ్రామున్నూ, దానికి కేశవరావుగారి జవాబున్ను చదవడమైనది. రాజీమయమై శ్రీ కేశవరావుగారు ప్రకటించిన సూచనలను సభవారు ఆమోదించిరి.

నెల్లూరు సమావేశం

7-12-42 తేదీన స్థాయిసంఘ సభను నెల్లూరులో జరుపుట ఈ కమిటీవారితో సంప్రదించకుండా ఏర్పాటు చేయబడినది. చాలామంది సభ్యులకు సెలవుదినము కాకపోవుటచే, అనుకూలమున్న, సర్ విజయగారి రాజీప్రయత్నములకు భంగకరముకావున ఈ కమిటీవారు సదరు సమావేశమును 20 వ తేదీనగాని, 27 వ తేదీనగాని కేంద్రస్థలములగు బెజవాడలోగాని గుంటూరులోగాని జరుపుటకు నిర్ణయించుచున్నారు. వారి వీలునుబట్టి అధ్యక్షులవారు పై తేదీలలో పై స్థలములలో ఆ సభసమర్పుటకు యీ కమిటీవారు కోరుచున్నారు. అని మరియొక తీర్మానం గురింపబడెను.

23-వ ఆంధ్రమహాసభ

23 వ ఆంధ్రమహాసభకు జరుపుట విషయమై గుంటూరుజిల్లా ఆంధ్రసభ-రి ఆహ్వానమును ఈ కమిటీవారు ఆమోదించుచూ, సభా నిర్వాహణ విషయమై తగు ఏర్పాట్లు ప్రారంభించుటకు గుంటూరుజిల్లా ఆంధ్రసభ స్థాయిసంఘమువారికి అధికారమిన్నబడెను.

23 వ ఆంధ్రమహాసభకు అధ్యక్షుల పేర్లను అన్నిజిల్లాఆంధ్రసభ స్థాయిసంఘములవారు ఈ నెలాఖరులోగా (డిసెంబరు 31 తేదీలోగా) సూచించుచూ ప్రధాన కార్యదర్శిగారికి తెలుపవలసినదిగా కమిటీవారు తీర్మానించుచున్నారు.

స్థాయిసంఘ సమావేశానికి తీర్మానాలు

రాబోవు స్థాయిసంఘ సమావేశములో సభ్యులు ప్రవేశపెట్టదలచు తీర్మానములను 15-12-42 లోగా ప్రధానకార్యదర్శి శ్రీ పంప్రంగి కేశవరావు, బి. ఎస్. సి., బి. ఎల్., గారికి బెజవాడకు అందునట్లు పంపవలయునని కార్యదర్శిగారు తెలుపుచున్నారు.

బెజవాడ ఆహ్వానం

బెజవాడ, డిసెంబరు 8:—

బెజవాడ అన్ని జిల్లాలకు సులభంగా అందుబాటులో కూడలిగా ఉన్నందువల్ల ఆంధ్ర మహాసభ స్థాయిసంఘ సమావేశాన్ని 17 వ తేదీన బెజవాడలో జరుపవలెనని ఆంధ్ర మహా సభాధ్యక్షులను సర్ విజయగారిని కోరుచు బెజవాడ ఆంధ్ర మహాసభాధ్యక్షులగు డాక్టరు దక్షిణామూర్తిగారు తెలియజేసిరి. (జ. వి.)

శ్రీ విజయనగరం మహారాజ కుమార్‌గారు

ఖరగ్పూర్, డిసెంబరు 4:—

ఆంధ్ర మహాసభాధ్యక్షులు సర్ పి. విజయానంద గజపతి మహారాజ్ కుమార్ ఎం. ఎల్. ఏ. గారు విజయనగరానికి డిసెంబరు 1 తేదీ మదరాసు వెళ్లే కలకత్తా మెయిలులో వెళ్లుచుండగా ఖరగ్పూరు ఆంధ్రులు వారిని స్టేషనులోకలిసికొని స్వాగత మొసగిరి ఖరగ్పూరు మున్నగునుదూరప్రాంతాలలో గల ఆంధ్రులపిల్లలు చదువుకునేవిషయమున గల యిబ్బందులను శ్రీ జి. యల్. యన్. శర్మగారు రాష్ట్రేతర ఆంధ్ర విద్యాపరిషత్తు అధ్యక్షులు యిష్టాగోష్ఠిగా ఆంధ్రమహాసభాధ్యక్షులకు తెలియజేసిరి. అట్టియిబ్బందులను తొలగించుటకై తాను తిరుగు ప్రయాణంలో బి. యన్. రైల్వే ఏజెంటును సందర్శింపనెంచినట్లు సర్ విజయగారు చెప్పిరి.

పశువుల అభివృద్ధి

బెజవాడలో పశుప్రదర్శనం జరుప ప్రభుత్వపు గ్రాంటు

ఢిల్లీసభ తీర్మానాలు

(స్వకీయవిలేఖరి)

తేనాలి, డిసెంబరు 6:—

ఢిల్లీనగరములో గతనెల 21 వ తేదీ భారతదేశ వ్యవసాయ పరిశోధన పశువుల అభివృద్ధికమిటీ మహాసభ ఇండియా గవర్నమెంటు పరిశోధన వైస్‌రైర్మన్ సి. యం. కరెఖల్ ఆధిపత్యమున జరిగెను. సభకు బరోడా, బెంగాలు, బాంబే, ఉస్మాన్, లాహోరు, కలకత్తా, బెనుపూరు, లాలిపూరు, మద్రాసు ప్రాంతాలనుండి ఎగ్రికల్చర్ వెటరినరీ డైరెక్టర్లు, కెప్టెన్లు, రిసర్చి ఆఫీసర్లు హాజరయిరి.

మదరాసు రాజధాని నుండి ఆహ్వానింపబడిన అభినవ సహదేవ డా॥ యెజళ్ల శ్రీరాములుగారుకూడ హాజరయిరి.

తీర్మానాలు

పశువులసుష్టు, యోగ్యమగు పశుగ్రాసము మొదలగు విషయములనుగూర్చి యు ఇంకను పశువుల పెంపకము, పశుప్రదర్శనాభివృద్ధి, పశుగ్రాసపరిశోధన, ఒంటెల, మేకల అభివృద్ధి మొదలగు విషయములను గూర్చి అనేక తీర్మానాలు గావింపబడెను.

పశుప్రదర్శనములకు గ్రాంటు

ఇండియాగవర్నమెంటువారు ఈ సంవత్సరము అన్నిరాష్ట్రములకు పశుప్రదర్శనములకుగాను రు 2000 లు కాంక్షన్ జేసిరి. ఆంధ్రరాష్ట్రమునకు బెజవాడలోను, తమిళరాష్ట్రమునకు తిరుప్పూరులోను, ఢిల్లీలోను ఆలిండియా పశుప్రదర్శనములు జరుపుటకు నిశ్చయించిరి బెజవాడలో జరుగు పశుప్రదర్శనమునకు ఇండియా గవర్నమెంటువారు 1000 లును, మద్రాసు గవర్నమెంటువారు 750-0-0 లున్నూ కాంక్షన్ జేసిరి.

బెజవాడలో పశుప్రదర్శనపు ఏర్పాట్లు

బెజవాడలో పశుప్రదర్శనమును మదరాసు వెటరినరి డైరెక్టరు బెజవాడ జిల్లా వెటరినరి ఆఫీసర్లు యీజమాన్యమున జరుపుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి సదరు ప్రదర్శనమునకు శ్రీ శ్రీ శ్రీ చల్లపల్లి రాజాగారు అధ్యక్షత వహింతురని తెలియుచున్నది.

గుంటూరులో చిల్లరకు కరవు

బియ్యం ధర వెరుగదల

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, డిసెంబరు 7:—

4 రోజులనుండి రూపాయికి చిల్లరదొరకడము చాల కష్టమైనది. ముఖ్యముగా 'కానులు' దొరకడములేదు. హోటలు, అంగళ్లు యజమానులు చిల్లర యిచ్చుట యివ్వబడదని తెల్పు నోటీసులు వేశారు. రైల్వేస్టేషను టిక్కెట్లమ్ము ప్రదేశమునందు ప్రయాణీకులు చిల్లరలేక చాల యిబ్బంది పడుచున్నారు.

బియ్యం ధర

ఈ వారములో మార్కెటునందు తిండి పదార్థములధర దిన దినమును హెచ్చుగనున్నది. ముఖ్యముగా బియ్యపుధర హద్దు లేకుండ హెచ్చుచున్నది. బియ్యం బస్తా 20/- రూపాయలకు కూడా ధర పెరగవచ్చునని ప్రజలు తలంచుచున్నారు. వీదలకు, మధ్యరకపుప్రజలు, ఈ లాగు ధరలు పెరిగిన ఇబ్బందులకు పాలగుదురు. త్వరగా ప్రభుత్వమువారు బియ్యపు ఎగుమతిని ఈ జిలానుండి నిషేధించవలెను. ప్రభుత్వంవారే బియ్యపు ధరలు తక్షణమే నిర్ణయించవలెనని ప్రజల కోరుచున్నారు.

ధాన్యంఎగుమతులపై పురపాలకసంఘు తీర్మానము

గుంటూరు, డిసెంబరు 7:—

శనివారం గుంటూరు పురపాలక సంఘపు అత్యవసర సమావేశము సాయంకాలము శ్రీయుత రావు బి॥ తెల్లాకుల జాలయ్య శ్రేష్ఠిగారి అధ్యక్షత క్రింద జరుపబడెను. ప్రస్తుతము బియ్యపు ధరలు విపరీతముగా నున్నందున ప్రభుత్వమువారు తక్షణమే ఈ జిల్లాలో నున్న బియ్యము ధాన్యమును ఎగుమతి చేయకుండ ఆపివేయవలెనని కోరిరి. మరియు కొన్ని మార్పులతో 1943-44 బడ్జెటు ఆమోదింపబడెను.

గుండు మందు
కాల్పులను గమనించుము !

మానవునిచే తయారుచేయబడిన గుండుమందు, బాణాసంచులు, తనజాతిమీదనే ప్రయోగించిన అదికూర్ప్రయోగమగును. ఎల్లకాలము విడ్డలకు సంతోషము కలుగజేయు నిమిత్తము ఎట్టి ఆపాయమునకుగాని, దౌర్జన్యప్రబలత్వమునకుగాని తావియ్యక సామాన్యరీత్యా గుండుమందును కాల్చుటకు మరేదారిలేనందున ప్రస్తుతము పైచెప్పిననిమిత్తమై కొందరు ఈ యుద్ధపుకాల్పులను ఎదుర్కొనుచున్నారు.

డిఫెన్సు స్వీకులకు వలయు గుడ్డలను తయారుచేసే విషయం కంత సంతోషములేదు. సామాన్య జనులకు సంతోషపెట్టు పెక్కురకముల క్రొత్త క్రొత్త వస్త్రములకు వలయు గుడ్డలు తయారుచేసిన మేమెంతో సంతోషించుదుము అయితే ప్రస్తుతము రక్షణపు అవస్యకత ఎక్కువగా నుండుటచే శాంతిస్థాపన యైనతర్వాత గుడ్డల రకములనుండి పొందవలయును.

V వి అంటే విజయము ... తరువాత మీకు శ్రేష్ఠమైన సూట్లకు, షర్టులకు వలయు గుడ్డలను ఈ ట్రేడ్ మార్కు నుబట్టి ఏరుకొనుడు.

బిన్నీవారి బెంగళూర్ మిల్స్: ది బెంగళూర్ ఉల్లన్, కాటన్, & సిల్కుమిల్స్ కం॥ లి॥



Allenburys

అలెన్‌బరీస్‌వారి పేరొందిన సరకులు దొరకటం చాలా కష్టం. కొన్ని యుద్ధకాలంలో అసలు దొరకవు. ఇంతకాలం నమ్మకంగా పనిచేసిన, యీ సరకులు, సదుపాయం యేర్పడిన వెంటనే యథాప్రకారం బాగా సరఫరా యగునని భారతీయులు పూర్తిగా నమ్మవచ్చును.

Allenburys

FOODS · FEEDERS
RUSKS
HALIBORANGE
CASTOR OIL
BYNIN AMARA

Allen & Hanburys Ltd.
(Incorporated in England)
Clive Buildings,
CALCUTTA

మంచి గడియారాలు తక్కువ ధరలు

మేము యుద్ధానికిముందు కొనటంబట్టి చౌకగా అమ్ముతున్నాం. సరియైనటైము చూపుతుంది, 5 సం॥ గ్యారంటీ. క్రోమియం కేసు రిస్టువాచి రు 12/8/- గోల్డెన్ రు 14/- లేడీస్ సైజు రు14/- రోల్డుగోల్డు రు 16/8/- రెక్టాంగులర్ రు 20/-4 జాయింట్సుగల రోల్డుగోల్డు 10 సం॥ల గ్యారంటీ రు 25/- శ్రేష్టమైంది రు 27/- పోస్టేజి అ. 10 లు అదనము.
H. DAVID & CO, P.B. 11428, CALCUTTA.

కాశ్మీర్
దగ్గు, కఫము, అయాసములకు
కరసముద్రం ఫార్మసీ,
రాజమండ్రి

ఉచితం

ఫ్రెంచి ఆర్టు ఫోటోలు

సుందరమైనపోజులలో తీయబడిన యువతులఫోటోలు. రు. 2/8/- పంచిన కాంపిలు పంపబడును. ఒకతులం ఫ్రాన్సీగోల్డు ఉచితముగా పంపబడును. E (2-123)
EAST & WEST TRADING CO,
Halqa No. 34, Lahore.

రూ 60,000 ల ఆభరణాలు
యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు ఆందరికి తెలియుటానికి ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు ఒకజత చెవిపోగులు ఒకజత ఫ్రాన్సీగాజులు, 2 ఉంగరాలు గల ఒక కాంపిలు పెట్టుగా తగ్గింపు తీసివేయక ముందే ప్రాను కొనువారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి. ఈ బంగారం గీటురాతిపై అసలు బంగారంవలె వుంటుంది, అసలు బంగారముతో కలుస్తుంది. పొస్టు గల క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితం. H (2-118)
MINERVA GOLD CORPORATION.
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

నమ్మకమైన
సమస్త ఆయుర్వేద ఔషధములు
దొరుకు స్థలము:
శ్రీ కృష్ణ
ఆయుర్వేద ఫార్మసీ,
ఏలూరు.
కేటలాగు ఉచితము.
</అ>

వలబద్ధము, అజీర్ణము
సులబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొలలు వాటిని హరించి శూల విశేషనమును చక్కగా కలిగించుటకు
రోజాపుప్పు లేహ్యము
వాడుడు. మధురమయినది.
15 కుటుంబ్బ అ 12/- వి.పి.చార్జి అ 7/-
వి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఉండి రైల్వేస్టేషను కేసు

ముద్దాయిలకు రెండేండ్ల కఠిన శిక్ష 23 దెబ్బలు

భీమవరం, డిసంబరు 7:— ఉండి రైల్వేస్టేషను తగులబెట్టిరని త్రియుగులు ఇందుకూరి శివరామరాజు, కె. పాపన్న, అప్పన్న, యస్. రామన్న కే. వంకటస్వామి, వీ. సత్యనారాయణమూర్తి, లండా జగ్గారావు, యస్ కృష్ణమూర్తి, యం. నరసింహులు, పి. పాపయ్య, యస్. సాంబయ్య, అనువారిపై ఇ. పి. సి. సెక్షను 147 కేళరక్షణ నిబంధనలు 35 (1) (బి) 35 (4) 121 క్రింద స్పెషలు మేజస్ట్రేటుకోర్టు నాకు నేబడిన శేషవిచారణ నిన్న గిసి మేజస్ట్రేటు శ్రీ ఐ. వి. శేషగిరిరావుగారు నేడు తీర్పు నొసగిరి. 5, 6, నెంబరు ముద్దాయిలు, శ్రీ వీ. సత్యనారాయణ, శీయల్. జగ్గారావుగార్లు తప్ప తతిమ్మ ముద్దాయిలందరు అపరాధులు గా మేజిస్ట్రేటు నిర్ధారించి వారందరికి ఒక్కొక్క నేరమునకు చెరి రెండేండ్ల కఠినశిక్ష విధించెను. అయితు ఆరు ముద్దాయిలను నిరపరాధులని వదిలివేసిరి. ఆర్డినెన్సుక్రింద రెండు నేరములకై 1 నుండి 4 వరకును 7 నుండి 10 వరకును నెంబర్ల ముద్దాయిలకు చెత్తముతో చెరి 20 దెబ్బలు కొట్టుటకు మేజిస్ట్రేటు ఉత్తరవు చేసెను. (స్వ. వి.)

తెనాలి జరిమానాలు

అప్పయిజరుకు విజ్ఞప్తి

మదరాసు, డిశంబరు 9:— తెనాలిపురంపై సామూహికజరిమానాల విషయమున ఆపురి వర్తకుల తరఫున ఎన్. డి. వరదాచారిగారు నిన్నను మధ్యాహ్నము అడ్వైజరు సర్ జార్జిబోసుగారిని సంప్రదించి, తెనాలిలో వర్తకులపైనే యెక్కువ పన్ను విధించబడినదనియు, ఎవరు యివ్వగలరో, ఎవరు యివ్వలేరో తెలుసుకోకుండా ముఖ్యంగా వర్తకులపైనే కఠినంగా అధిక జరిమానాలు విధించి రనియు వారు కెప్పిరి.

పాట్నానగరం తిరిగి మామూలుస్థితికివచ్చినందున ఆపురంపై విధించినపన్ను ప్రభుత్వంవారు తీసివేసినట్లు తెనాలిపైపన్నుకూడ తీసివేయవలె నియు వరదాచారిగారు సూచించిరి. ఏకారణంచేతనైన పన్నుతొలగించలేకుంటే అందరిపై సరిసమానంగా విధించి వాయిదాలపై స్వాధీనపరచి వసూలుచేయడం మంచిదనిరి.

సర్ బోసుగారు శ్రద్ధగ అంతయు విని, యిప్పటిలో ప్రభుత్వంకరపున ఏమి చెప్పలేం. కాని విషయమంతా విచారింపనని చెప్పినట్లు తెలియుచున్నది.

బొబాయి దూది

బొంబాయి, డిశంబరు 8:— బొంబాయిదూది ముగింపుధర జనవరి

అత్యధిక ధర	403-0-0
అత్యల్ప ధర	394-8-0

దూదిధర నిలకడతో ప్రారంభమై తరువాత మందగించెను. ముగింపు వేళకు మళ్లీ స్థిరపడెను. (అ. ప్రె.)

రామచంద్రపురం వాస్తవ్యునకు కొరడాదెబ్బల శిక్ష

విస్సన్నపేట ట్రావలర్సుబంగళాకు నిప్పు

వరంగలు జిల్లాలో అరెస్టు

(మా విశేషకులవద్దనుండి)

రాజమండ్రి, డిసెంబరు 6:— రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారు రామచంద్రపురం కాపురస్థుడైన ఊటుకూరి నరసింహరావు అనువానికి డిఫెన్సు చట్టం కింద నేరమునకై ఒక సంవత్సరము కఠినశిక్ష విధించి, పండ్రెండు దెబ్బలకు ఆజ్ఞాపించిరి.

ట్రావలర్సు బంగళాకు నిప్పు

నూజివీడు, డిశంబరు 7:— మొన్నరాత్రి విస్సన్నపేట లోకల్ ఫండు ట్రావలర్సు బంగళాలో ఉన్న కుర్చీలు బల్లలు వగైరా ఎవరో కారుమీద వచ్చి తగులబెట్టి వెళ్లినట్లు తెలిసినది. బంగళాకప్పు పొగచూరినది. దర్వాజాలు కొంచెముగా తగులబడినవి. అంతలో బంగళా వాచారు లేచి కేకలువేయగా వారు నీరు పోగై మంటల నార్పివేసిరి. ఈ పనిచేసిన వారెవరో తెలియలేదు. అరుమానముమీద కాశీ సోమశేఖరాచార్యులు, జనాబ్ పలాగు సాహెబు, ఆకుల సుబ్బయ్య, ఎర్రోజు జగన్నాథాచార్యులు గార్లను విస్సన్నపేట పోలీసువారు ఎరెస్టుచేసి నిన్న బెజవాడ తీసికొనివెళ్లిరి. ఈ అరెస్టుచేయబడినవారందరు కమ్యూనిస్టుపార్టీకి చెందినవారు.

భీమవరం అల్లరులకేసు విచారణ

డిసెంబర్ 6:— నిన్నటిదినము తాలూకా ఆఫీసుకేసులో తిరిగి మరికొందరు సాక్షులు విచారింపబడినారు. అప్పట్లో తహల్దార్ చార్జీలో ఉన్న సబ్ మేజస్ట్రేటు శ్రీ వి. వెంకయ్యనాయుడుగారు సాక్ష్యము నిచ్చిరి. భీమవరం పంటబుణములసంఘ కార్యదర్శిని అడ్వకేటున్న అయిన శ్రీ నంబూరి సుబ్బేశ్వరరావుగారు కూడ సాక్షిగా విచారింపబడిరి.

వీరుగాక సబురిజస్ట్రారు శ్రీ కె. పాపయ్యాచారిగారు శివరావుపేట స్టేషను మాస్టరు శ్రీ జి. చిరంజీవరావుగారు, అప్పటి డిప్యుటీకలెక్టరు శ్రీ ఇ. రామానుజులచారు నాయుడుగారుకూడ విచారింపబడిరి. తిరిగి కేసు డిశెంబర్ 18కి వాయిదా వేయబడెను.

జగ్గయ్యపేట కేసు

బెజవాడ, డిశంబరు 7:— ఈ రోజున బెజవాడ సబుడివిజనల్ మేజస్ట్రేటుకోర్టులో విచారణ కావలసిన జగ్గయ్యపేట ప్రేలుడుకేసు డిశెంబరు 17 తేదికి వాయిదా వేసిరి. అందు పారిపోయిన ముద్దాయి డాక్టరు కె. శోభనాద్రిగారు ఇంతవరకు దొరకలేదు.

ఆరికపూడి రమేశ్ గారికేసు డిశెంబరు 21 కి వాయిదావేసిరి. వల్లూరువద్ద నిషేధకర పత్రములు గలవని అరస్టుచేసిన అన్నే గంగాధరం, గన్నె భాస్కరరావుగారల కేసులు డిశెంబరు 17 కు వాయిదావేసిరి.

బెజవాడలో పాకలకు నిప్పు

బెజవాడ గవర్నరుపేటలో బందరు కాల్వకట్టమీద వేయబడిన గవర్నమెంటు వారి తాటాపుపాకలకు నిప్పంటుకు తగలబడుచుండగా ఎ.ఆర్. పి. వారు వచ్చి వెంటనే ఆర్పివేసిరి. అగ్నిదేవుడే కలిగెను. పోలీసువారు విచారించుచున్నారు.

శ్రీ కొమరగిరి నారాయణరావుగారి అరెస్టు

హైదరాబాదు, డిసెంబరు 7:— వరంగల్లుజిల్లా ఆంధ్ర మహాసభా కార్యదర్శులును, నిజాంరాష్ట్రాంధ్ర స్థాయిసంఘ సభ్యులు నగు శ్రీ కొమరగిరి నారాయణరావుగారు డిశంబరు 3వ తేదీన మట్టివాడలోని పాతమార్కెట్టులో నిజాంరాష్ట్రాంధ్రమహాసభా స్థాయి సంఘము వారి తీర్మానము ప్రకారము ఆక్షేపణీయమగు వాక్యముల బల్కుచున్నందున పోలీసువారిచే అరెస్టు గావింపబడిరి.

మహబూబుకాలేజి విద్యార్థులసమ్మె

డిసెంబరు 7:— సికిందరాబాదులోనున్న మహబూబుకాలేజి (హైస్కూలు వరకే చదువు చెప్పుదురు) విద్యార్థులు శనివారము నాడు సమ్మెకట్టిరి. కాలేజీలో దాదాపు 15 వందలమంది బాలురు చదువుచున్నారు.

కాంగ్రెసునాయకుల అరెస్టులు జరిగినప్పుడు జరిగిన సమ్మెల సందర్భములో నలుగురు విద్యార్థులను కాలేజీ అధికారులు తీసివేసిరి. మిగతా విద్యార్థులు శాంతముగా ప్రవర్తించిన తీసివేసిన విద్యార్థుల తిరిగి చేర్చుకొనెదమని కాలేజీ అధికారులు చెప్పినట్లును, తమ మాట ప్రకారం మా విద్యార్థులమరల కాలేజీలో చేర్చుకొననందున శనివారంనాడు సమ్మె జరిగినట్లు తెలియుచున్నది.

నెల్లూరులో అరెస్టు

నెల్లూరు, డిసెంబరు 7:— ఈ నెల తే 5 ది సాయంకాలము నెల్లూరులో మునిసిపలు పార్కులో శ్రీ పందవాళి గోవిందరాజులుగారు నిషిద్ధకర పత్రములు పంచినందులకు అరెస్టుచేయబడిరి.

పరారియైన కమ్యూనిస్టుల అరెస్టు

రాజమండ్రి, డిసెంబరు 7:— కొన్నిరోజులనుండి పరారీఅయి యుండి పోలీసుల పట్టుకొనటానికి యత్నించుచుండిన బారువ నివాసి శ్రీ గోపు లచ్చన్న, దివిసీమ వాస్తవ్యుడు శ్రీ కిల్లి అప్పలస్వామి అను కమ్యూనిస్టులను రాజమహేంద్రవరం పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు నిన్న యిక్కడ అరెస్టుచేసెను. ఆక్షేపణీయమైన వాఙ్మయము ఒకబాకు ముద్దాయిలవద్ద నుండెను.

మదరాసులో నీటి నష్టము

(*)

తగ్గించుటగూర్చి కమిషనరు సమాధానం

ప్రాథమిక విద్యాబడ్జెటు వివరాలు

మదరాసు, డిశంబరు 9:— మదరాసు కార్పొరేషను సమావేశంలో నిన్న సాయంకాలం ప్రాథమిక విద్యాబడ్జెటుపై చర్చజరిగెను. ముందుగ నగరంలో నీటిసరఫరా తగ్గించుటనుగూర్చి కమిషనరు ఉత్తరువులపై చర్చజరిగెను.

నీటినష్టము

ప్రస్తుతం రెడుహిల్సు చెరువులో నీరు అతితక్కువగనుండి 1938 సంవత్సరం కొలతకన్న 2½ అడుగులు తక్కువగనుండి చోలవరం, చెరువులోకూడ తక్కువగనున్నది. ఈ ఏడాంతపు 19 అంగుళంవర్షం మాత్రం పడినది. కావున దినమునకు 13½ గాలనులు మాత్రమే నీరు వాడినచో సుమారు 9 నెలల వరకు సరిపోవును. ఇపుడు వాడుచున్నట్లు నీరు ఎక్కువవాడినచో జూనుతో సరిపోవును. అందుచే యిట్లు తగ్గించవలసివచ్చెను. అని కమిషనరు వ్రాత సంజాయిషీలో తెలిపియుండెను నెలరోజులనుండి కమిషనరు యీవిషయం యోచిస్తుయుండి సభవారి వెందుకు సంప్రదించలేదు. అక్కస్మాత్తుగ ఉత్తరువెందుకు చేయవలసి వచ్చెనని దాసోదర రెడ్డిగారు ఆక్షేపించిరి.

కమిషనరు పుల్లారెడ్డిగారు ప్రత్యుత్తరమొసంగుచు యీ విషయమున తాసెట్టిక్షమాపణ కోరవలసినదేమియు లేదనియు, సభవారితో సంప్రదించి సుమతి పొందాలంటే చాల ఆలస్యమగునని యు, యిటువంటికార్యములందు ప్రజలఅవసరములను శ్రేయస్సును అరక్షణ స్వయంగా చర్యగైకొనవలసి యున్నదని, నీటి సరఫరా తగ్గించుట తప్పగనెంచ వీలు లేదనియు, యిప్పటినుండి వాడుక తగ్గించుకోకుంటే ఎండకాలంలో చాలాయిబ్బందిపడవలసి వస్తుందనియు, ధనికులు పెద్దబంగళాలున్నవారు నూతులు బాగుచేయించి నీళ్లు వాడుకోడం మంచిదనియు సూచించిరి. పైగా యంత్రసామగ్రి దొరకనందున ఎలక్ట్రిసిటీ వాడుక తగ్గించవలసినందున వాటికు వర్కుస్సంపులు ఎక్కువసేపు పనిచేయకుండుట మంచిదని ప్రభుత్వంవారు హెచ్చరించియున్నారని తెలిపిరి.

ఈవిషయం వచ్చేసభలో చర్చించుటకు వాయిదా వేయబడెను.

ప్రాథమిక విద్య బడ్జెటు

విద్యాస్థాయి సంఘాధ్యక్షులగు మహమ్మదు ఇబ్రహీంగారు ప్రాథమిక విద్యాశాఖ బడ్జెటు ప్రవేశపెట్టిరి. ఈ శాఖకు 10,56,800 రూపాయలు రాబడిగలదు. 11,35,000 రూపాయలఖర్చు. లోటు రు 78,500. కనుక విద్యాపన్ను నూటికి 8 నుండి 9½ వరకు పెంచవలె నని విద్యాస్థాయిసంఘంవారు సూచించిరి.

కొంతచర్చ జరిగినపిమ్మట బడ్జెటు తిరిగి స్థాయి సంఘానికి పంపించమని గోపతి నారాయణస్వామిశెట్టిగారు ప్రతిపాదించిరి. విద్యాశిస్తు నూటికి 1½ వంతు పెంచాలనే సూచన తొలగించాలని టి. ఆర్. కోనండరాము ముదల్యారుగారు సవరణ ప్రతిపాదించగ దాసోదరనాయుడుగారు బలపరచిరి.

కమిషనరు చర్చకు బదులు చెప్పుచు, విద్యాశాఖకు కరవు అలవెన్సులు 96000 యిచ్చుటచేతను యీ భత్యాల నిమిత్తం ప్రభుత్వానికి ఋణం సాలీనా 9000 తీర్చుకోవలసియుండుట చేతను, ఖర్చు లధికమయినవనియు, ఉపాధ్యాయులను తగ్గించుటకు సభవారు ఒప్పుకోలేదనియు, అందుచే విధిలేక పన్ను హెచ్చించ కోరవలసి వచ్చెననియు చెప్పిరి.

సవరణతోబాటు, చర్చ వాయిదా వేయాలను తీర్మానం అంగీకరించబడెను. ఈ చర్చ తిరిగి 14 వ తేదీ జరుగును.

రూ 1000 లు ఉచితం

లాహోరులో
బంగారం తులం రూ 2/- లు
బ్రిటిష్ న్యూ గోల్డు
అద్భుతమైన ప్రచారణ పొందినది
ఒక్కమారు వాడిన మీకే తెలుస్తుంది.

బి. బ్రోమ్‌చందపాలోట్, నగబజార్, ఢిల్లీ యిట్లు వ్రాశారు:—

"మీ 'న్యూగోల్డు' బంగీ అందినది. సంతసము. ఈ బంగారానికి, అసలు బంగారానికి వ్యత్యాసం మేము లేకుండుటం చూచి చాలా సంతసించాను. తిరుగు టపాలో యింకో 6 తులాలు పంపవలెను. ఆర్డరు తర్వాత మళ్లీ పంపుతాను."

ఈ బంగారం గీటురాతిపై అచ్చబంగారంలాగా నుండును తీగెలుగాను, తేకులుగాను సాగగొట్టవచ్చును. దీనితో అన్నిరకాల నగలు చేయవచ్చును. బాగా అనుభవంగల నగలవర్తకులుకూడ దీనికి, అసలుబంగారానికి భేదం కనుక్కోలేకుండుట పై యోగ్యతాపత్రం బూటకమని బుజువుచేసేవారికి రూ 1000 బహుమతిని.

దీనిని అందరికి తెలియజేయటానికి గాను ప్రస్తుతం ధర తులం రూ 2/- లుగా నిర్ణయించబడినది. పోస్టేజి అదనం. 3 తులాలు రూ 5/6; 6 తులాలు రూ. 10/-; 15 తులాలు రూ. 22/-లు; 40 తులాలు రూ 55/-

"నచ్చకపోతే డబ్బు గ్యారంటీగా వాపసు చేయబడును."

ఉచితం: 3 తులాలు కొనువారికి ప్యాకింగు ఉచితం. 6 తులాలు కొనువారికి ప్యాకింగు, పోస్టేజికూడ ఉచితం. 40 తులాలు కొనువారికి ప్యాకింగు, పోస్టేజి గాక 24 గంటల వైండింగుగల, 10 సం॥లు గ్యారంటీతో ఒక నిజమైన కడియారం ఉచితం యివ్వబడును. L 2-65)

సోలు డిస్ట్రిబ్యూటర్లు:—
GOODLUCK COMPANY, 30, Nisbet Road, LAHORE. (Pun ab)

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY LTD.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
(స్థాపించిన సం॥ 1871.)
భారతదేశమంతట అమలుజరుగుచున్న
గొప్ప మ్యూచుయలు లైఫ్ ఆఫీసు.
గత 70 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టు, బొంబాయి.
సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను
తగిలిన అడ్రసుకు దరఖాస్తులు పంపుడు:
యస్. వీ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

క్లెయిము పరిష్కార ప్రశంస

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ

సెక్రటరీగారి సమక్షమునకు:—

ఆర్యా,

వందనములు. మా తండ్రి లేట్ నీలూరి నాగిరెడ్డిగారు 15995 పట్టాక్రింద రు 1000 లకు ఇన్సూరు చేసియుండిరి. క్లెయిము పరిష్కారవందర్భమున తామున్నూ తమ అనంతపురం రాయలసీమ బ్రాంచి ఆఫీసు, ఆఫీసర్-ఇన్‌చార్జిగారను శ్రీ డాక్టరు సీతారామయ్యగారు తగు శ్రద్ధవహించి అతి శీఘ్రముగా పరిష్కరించినందులకు నా కృతజ్ఞతాపూర్వక వందనములు. తమ కంపెనీపట్ల రాయలసీమ ప్రజలయందు ఆదరాభిమానములు పెంపొందుచున్నవని నేరుగా చెప్పనక్కరలేదు. తమ కంపెనీ దినదినాభి వృద్ధిగాంచుగాక.

గొంబెర్ల,
కుత్తిపోస్టు, అనంతపురంజిల్లా,
20—11—42

ఇట్లు,
(సం) నీలూరి సుంకిరెడ్డి.

సరియైన నకలు

బాంబు ను

మీ స్వంత డబ్బుతో కొని యివ్వలేకపోతే
బాంబులను వేసే విమానాలను కొనటానికైన
మీరు సహాయపడవచ్చును
కాబట్టి
గవర్నరు యుద్ధనిధికి ధన మివ్వండి.

రాజా స్నో అందము నిచ్చును; అ. 12.
రాజా స్నో హేరాయిలు వెంట్రుకలను పెంచును; రు. 1/-
రాజా స్నో కస్తూరి సోపు, ఆరోగ్యము, అందము నిచ్చును. అ. 6/-

భారత సైన్యాలకు చర్చిలు సందేశం

వావెలు నేటి రేడియో ప్రబోధం

ఢిల్లీ, డిశెంబరు 8:— జపానువారు యుద్ధం ప్రకటించి నేటికి సంవత్సరం అయినది. ఈ వార్షికదిన సందర్భములో బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు భారతదేశములోని సైన్యములకు యీ క్రింది సందేశమును పంపిరని నేడు వావెలు నేటి రేడియోలో ప్రసంగించుచు భారతదేశసైన్యమునుద్దేశించి చెప్పిరి.

చర్చిలు సందేశం

చర్చిలుగారు యీక్రింది సందేశమును పంపిరి.

జపానుకు కొన్ని తాత్కాలిక విజయములు కలిగినవి. కాని అందువల్ల మనము మరింత బలోపేతమైన పెద్దసేనలను శత్రువు నెదిరించుటకు సిద్ధపరచితిమి. బ్రిటిషుసేనలు అమెరికను సేనలు, చైనాసేనలు. గవ్యను సేనలు, ఏకమైయున్నవి త్వరలోనే జపానుతో మనము బలాబలములు లెక్కచూచుకొనగలము.

భారతదేశములో అమెరికా సేనలు, ఇంగ్లండుసేనలు, చైనా సేనలు, బర్మాసేనలు, నేపాళ సేనలు, ఆఫ్రికా సేనలు, సింహళ సేనలు కలవు. ఈభారత సైన్యములు భారతదేశాన్ని సింహళమును ముక్తంగా రక్షించవలెను. పాశ్చాత్య ఖండంలో ఇంగ్లాండు ఏవిధంగా శత్రువు నెదిరించుచున్నదో ప్రాచ్య ఖండంలో ఇండియా ఆవిధంగా శత్రు నెదిరించవలె మీరు సాగించవలసిన పోరాటం చిరకాలం జరుగవచ్చును. కాని, చివరకు శత్రువును పూర్తిగా ఓడించి విజయలక్ష్మిని చేబట్టునది మీరే.

అప్పుడు ఇప్పుడు

పైరీతి చర్చిలుగారు తమ సందేశమును పంపిరి. గత పేజీలలో మన శత్రువులు చాలా విజృంభించి యుండిరి. వారి వ్యూహములు పాడుకూడా చేయగల్గితిమి. అందువల్ల మే ఆఫ్రికాలో మనమిప్పుడు జయింపగల్గుచున్నాము. ఇప్పుడు గవ్యనులుకూడా ఎదురు దాడి చేయగల్గుచున్నారు.

Printed and Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.